Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 219 విశాఖపట్నం, 13 జూన్ 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఆంధ్రప్రదేశ్‌లో 'చంద్రోదయం'.. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం

ఎంతో ఉత్కంఠగా సాగిన అసెంబ్లీ ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించి... నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన దార్శనికుడు.. చంద్రబాబు. ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో కేవలం 23 స్థానాలకు పరిమితమైన దశ నుంచి... జగన్ వంటి అరాచక, విధ్వంసకర పాలకుడికి ఎదురొడ్డి పోరాడి, చంద్రబాబు అద్భుత విజయం సాధించారు. మిత్రపక్షాలతో కలసి 164 స్థానాలు గెలుచుకుని నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. నవ్యాంధ్ర సారథిగా పాలనా పగ్గాలు స్వీకరించారు. 1978లో 28 ఏళ్ల వయసులో ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభలో ప్రవేశించాక ఇప్పటి వరకు... ఆయన 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకం. 1995లో తెదేపాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో... సెప్టెంబరు 1న ఆయన ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండు దఫాలు, నవ్యాంధ్రకు ఒకసారి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన... ఇప్పుడు నాలుగోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా, పదిహేనేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలో ఇప్పటికీ రికార్డే! ఆయన సాధించిన విజయాల్ని తరచి చూస్తే... వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కృషి, క్రమశిక్షణ కనిపిస్తాయి.

**విలక్షణ రాజకీయవేత్త**

సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన చంద్రబాబు చిన్నప్పటి నుంచి నాయకత్వ లక్షణాల్ని పుణికి పుచ్చుకున్నారు. యూనివర్సిటీ



రాజకీయాల్లో చురుకైన పాత్ర నిర్వహించారు. 1978లో చిత్తూరు జిల్లా చంద్రగిరి నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1980లో అంజయ్య మంత్రివర్గంలో స్థానం పొందారు. 1980-83 మధ్య పురావస్తు, సినిమాటోగ్రఫీ, సాంకేతిక విద్య, పశుసంవర్ధకశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి, చిన్ననీటి పారుదల వంటి శాఖల్ని సమర్థంగా నిర్వహించారు. ఎన్టీఆర్ తన కుమార్తె భువనేశ్వరితో ఆయనకు వివాహం జరిపించారు. ఎన్టీఆర్ తెదేపాను స్థాపించాక... తొలి ఎన్నికల్లో చంద్రబాబు కాంగ్రెస్ తరఫున చంద్రగిరిలోనే పోటీచేసి ఓడిపోయారు. అనంతరం తెదేపాలో చేరి తన రాజకీయ దక్షత, సునిశిత మేధతో ఎన్టీఆర్‌కు కుడిభుజంగా మారారు. ఆగస్టు సంక్షోభంలో ఆయనకు వెన్నంటి నిలిచి, ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో క్రియాశీలంగా వ్యవహరించారు. 1989లో కుప్పం నియోజకవర్గానికి మారిన ఆయన అప్పటినుంచీ అప్రతిహతంగా గెలుస్తున్నారు.

**అన్నేళ్లూ ఒకెత్తు... గడచిన ఐదేళ్లూ ఒకెత్తు**

సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. కిందపడిన ప్రతిసారీ అంతే ఉత్సాహంతో పోరాటం ప్రారంభించి మళ్లీ గెలిచి చూపించారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో మొదటి నాలుగు దశాబ్దాలు ఒకెత్తు... గడచిన ఐదేళ్లూ ఒకెత్తు. గతంలో ఎందరో కాకలు తీరిన నాయకులతో కలసి పనిచేశారు. మహామహ యోధుల్ని ఢీకొట్టారు. రాజకీయ పోరాటాలు, గెలుపోటములు ఆయనకు కొత్తకాదు. ఏమాత్రం రాజకీయ పరిపక్వత లేని జగన్ వంటి నాయకుడి ఐదేళ్ల పాలనలో... చంద్రబాబు గతంలో ఎన్నడూ లేనన్ని అవమానాలు, కక్షసాధింపులు ఎదుర్కొన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారుల ఆర్థిక మూలాల్ని, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు జగన్ ఐదేళ్లూ విశ్వప్రయత్నం చేశారు. తెదేపా నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయించారు. భౌతిక దాడులు, హింసాకాండ యథేచ్ఛగా సాగాయి. జోగి రమేష్ మందీమార్బలాన్ని వెంటేసుకుని చంద్రబాబు ఇంటిపైకే దండయాత్రకు వచ్చారు. డీజీపీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న తెదేపా కేంద్ర కార్యాలయంపై వైకాపా మూకలు దాడికి తెగబడి, విధ్వంసం సృష్టిస్తే అప్పటి ప్రభుత్వం ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. చంద్రబాబు వయసు, రాజకీయ అనుభవానికి కనీస గౌరవం ఇవ్వకుండా... వైకాపా ఎమ్మెల్యేలు వెకిలి మాటలు, వ్యక్తిగత దూషణలతో చెలరేగిపోతుంటే... నిరోధించాల్సిన జగన్ వెకిలి నవ్వులతో ప్రోత్సహించినా ఆయన సహించారు. చివరకు అసెంబ్లీలో తన భార్య వ్యక్తిత్వాన్నే

(మిగతా 2లో)

## ముఖ్యమంత్రి పేషీలోకి తొలి అధికారి



ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్రకు అరుదైన అవకాశం లభించింది ముఖ్య మంత్రి చీఫ్ సెక్రటరీగా మరియు సీఎంఓ కార్యాలయం చీఫ్ గా నియమించారు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి స్వీకారం అనంతరం ఆయన బాధ్యతలను స్వీకరిస్తారు.

ఈ క్రమంలో సవిరిగాం వాసికి అరుదైన అవకాశం రావడంతో స్థానిక నరసన్నపేట నియోజకవర్గం జలుమూరు మండలం సవిరిగాం గ్రామానికి చెందిన గ్రామంతో పాటు నరసన్న పేటలో పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఏపీని నవశకం దిశగా నడిపించేందుకు సంపూర్ణంగా కట్టుబడి ఉన్నాం: ప్రధాని మోదీ



అసెంబ్లీ ఎన్నికల్లో జయభేరి మోగించిన టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నేడు లాంఛనంగా కొలువుదీరింది. బుధవారం గన్నవరం వద్ద జరిగిన ప్రమాణ స్వీకారోత్స వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్, నారా లోకేశ్ సహా 24 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు.

ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరై ఏపీ నూతన ప్రభు త్వానికి ఆశీస్సులు అందజేశారు. అనంతరం మోదీ మీడియాలో

(మిగతా 2లో)

## పవన్ ప్రమాణ స్వీకారం.. మెగా ఫ్యామిలీ ఆనంద క్షణాలు



ఆంధ్రప్రదేశ్ మంత్రిగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా ప్రమాణం చేస్తున్న సమయంలోనే సభా ప్రాంగణం అంతా దద్దరిల్లి పోయింది. ఈ కార్యక్రమానికి మెగా ఫ్యామిలీ, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ రాగా.. తమ అభిమాన హీరో ప్రమాణ స్వీకారం చూసేందుకు పెద్ద ఎత్తున మెగా ఫ్యాన్స్ తరలివచ్చారు. కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను అంటూ పవన్ ప్రమాణ స్వీకారం చేస్తుండగా.. ఆయన భార్య అన్నా లెజనోవా ముఖం సంతోషంతో వెలిగిపోయింది. భర్త ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీడియో తీస్తూ ఉప్పొంగిపోయింది. జనాల మధ్యలో కూర్చున్న అన్నా లెజనోవా పవన్ ప్రమాణ స్వీకారం చేస్తుంటే ఆనందంతో తన ఫోన్ లో వీడియో తీసుకుంది.

ఇక చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి స్టేట్ గెస్ట్ గా వచ్చిన చిరు వేదికపైనే కూర్చున్నారు. పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేస్తున్నంతసేపు తమ్ముడిని చూస్తూ ఉండిపోయారు. పవన్ ను చూస్తూ చిరు ఆనందంతో పులకరించిపోగా.. పక్కనే ఉన్న సూపర్ స్టార్ రజినీకాంత్ చిరును అభినందించారు. ఇందుకు సంబంధించిన వీడియోస్ సోషల్ మీడియాలో వైరలవుతుండగా..చిరు, పవన్ అనుబంధం చూసి ఎమోషనల్ అవుతున్నారు మెగా ఫ్యాన్స్. అన్నదమ్ముల ప్రేమకు అసలైన సాక్ష్యం చిరు, పవన్ అంటూ అభినందిస్తున్నారు.

పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం మొత్తం కన్నుల పండగగా జరిగింది. ఒకే వేదికపై నరేంద్రమోదీ, పవన్ కళ్యాణ్, చిరంజీవి, రజినీకాంత్, బాలకృష్ణ, చంద్రబాబు నాయుడు ఇలా అందరిని ఒక్కచోటు చూసి అభిమానులు, జనసేన, టీడీపీ పార్టీ కార్యకర్తలు, మెగా ఫ్యాన్స్, మెగా ఫ్యామిలీ ఆనందంతో పొంగిపోతున్నారు.

## వసతి గృహాల్లో దోమల నివారణ మందు స్ప్రేయింగ్ పూర్తి.



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పాఠశాలలు పునః ప్రారంభం నాటికి వసతి గృహాల్లో దోమల నివారణ మందు పిచికారీ(స్ప్రేయింగ్) పూర్తి కావచ్చిందని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు తెలిపారు. బుధవారం మలేరియా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా జిల్లాలో ఉన్న గిరిజన సంక్షేమ,సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఏసిఎం5%

(మిగతా 2లో)

## ఆధార్ - రేషన్ కార్డు అనుసంధానం గడువు 3 నెలలు పొడిగింపు



**అమరావతి:** ఆధార్ - రేషన్ కార్డును లింక్ చేయనివారికి కేంద్రం మరో అవకాశం కల్పించింది. దీనికి సంబంధించిన గడువును పొడిగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. 2024 జూన్ 30 తో గడువు ముగియనుండగా, సెప్టెంబర్ 30 వరకు పెంచింది. రేషన్ కార్డులు దుర్వినియోగం అవుతున్న నేపథ్యంలో అవకతవకలను అడ్డుకోవడానికి ఆధార్- రేషన్ కార్డ్‌ను లింక్ చేయాలని కేంద్రం గతంలో ఆదేశించింది. ఇప్పటికే చాలామంది ఆధార్ అనుసంధానం పూర్తి చేశారు. ఆధార్- రేషన్ కార్డు అనుసంధానం వల్ల అర్హులైన వారందరికీ ఆహార ధాన్యాలు అందడంతోపాటు నకిలీ రేషన్ కార్డులు తగ్గే అవకాశం ఉంటుంది. ఇప్పటికీ ఆధార్- రేషన్ కార్డ్ అనుసంధానం చేయనివారు ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. దీని కోసం సమీపంలోని రేషన్ షాప్ లేదా కామన్ సర్వీస్ సెంటర్ సాయంతో లింక్ చేయించుకోవచ్చు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డుతోపాటు అవసరమైన పత్రాలు అందించి బయోమెట్రిక్ వెరిఫికేషన్‌తో అనుసంధానం పూర్తి చేయొచ్చు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అనుసంధానం చేసే సదుపాయం కూడా ఉంది. ఇందుకోసం రాష్ట్ర పబ్లిక్

(మిగతా 2లో)

## ఒడిశా సీఎంగా మోహన్ చరణ్ మాఝీ ప్రమాణస్వీకారం



**భువనేశ్వర్:** ఒడిశా తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝీ బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు. ఉప ముఖ్య మంత్రులుగా కనక వర్ధన్ సింహ్ దేవ్, ప్రవటి పరిదా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిచేత ఒడిశా గవర్నర్ రఘుబీర్ దాస్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా హాజరయ్యారు. భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు సహా 30,000 మంది ప్రజానీకం పాల్గొన్నారు. మాఝీ ఆహ్వానం మేరకు బిజూ జనతాదళ్ చీఫ్ నవీన్ పట్నాయక్ సైతం హాజరయ్యారు.

**అతిరథ మహారథులు..**

మోహన్ చరణ్ మాఝీ ప్రమాణస్వీకారానికి హేమాహేమీలు హాజరయ్యారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైభవ్, నితిన్ గడ్కరి, జేపీ నడ్డా, అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, హర్యానా సీఎం నయబ్ సింగ్ సైని, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, త్రిపుర సీఎం మానిక్ సహా, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు హాజరయ్యారు. ఇటీవల జరిగిన ఒడిశా అసెంబ్లీ

(మిగతా 2లో)

HelpAge India | Fighting isolation, poverty, neglect
&
Visakhapatnam District Senior Citizens Welfare Association
Invite you to Mark
World Elders Abuse Awareness Day
Launch of National Report
On Friday, June 14th, 2024
05:00 PM to 08:00 PM
Venue : Public Library, 2nd Hall, Dwarakanagar, Visakhapatnam
Chief Guest :
Prof Dr. Sri Sudha,
Damodharam Law University Vice Chancellor
Guests of Honor :
Prof A. Udaya Bhaskara Devi
Smt. J. Madhavi
Assistant Director, Visakhapatnam Department of Differently abled, Transgenders and Senior Citizens
Event followed by High Tea
Walkathon
On Saturday, June 15th, 2024 @ 06:00 AM
Location At RK Beach, Near Kalikamatha Temple
Walkathon Flag off by
Chief Guest
Dr. A Ravi Shankar IPS
Commissioner of Police and Additional District Magistrate Visakhapatnam
Senior citizens associations, walkers clubs, NGO'S, Students and Volunteers are Welcome to Join for Walkathon
Followed by Breakfast



K. Mangapathy
President VDSCWA
Ph. 9000812397
Invited By
Mr. Mrinal Lankapalli ,
HelpAge India
Dr. P.K. Jose
Secretary General VDSCWA
Ph. 9440156638

# (మొదటి పేజీ తరువాయిలు)

## ఆంధ్రప్రదేశ్‌లో 'చంద్రోదయం'.. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం

కించపరిచేలా వ్యాఖ్యలు చేసేసరికి... సహించలేక మళ్లీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగుపెడతానని శపథం చేసి బయటకు వచ్చేశారు. ఆయనపై జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి... 52 రోజులు జైల్లో పెట్టినా మౌనంగా భరించారు. ఇన్ని అవమానాలు, దాడులు ఎదురైనా చెక్కుచెదరని స్థైర్యంతో పోరాడి ఈ ఎన్నికల్లో వైకాపా మూకల్ని మట్టికరిపించారు. పార్టీ చరిత్రలోనే అనన్య సామాన్యమైన విజయాన్ని నమోదుచేసి.... మరో 40 ఏళ్లకు సరిపడా పార్టీకి అవసరమైన జవసత్వాల్ని అందజేశారు.

**చేయూతలో ఆయనకు ఆయనే సాటి..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం చేశారు. శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. డ్వాక్రా సంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'పనిచేసే ముఖ్యమంత్రి' అన్న పేరు చాలా త్వరగా వచ్చింది. భారీ వర్షాలు, తుపానుల వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు 24 గంటల్లోపే అక్కడికి చేరుకుని పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేంతవరకు దగ్గరుండి పర్యవేక్షించిన ముఖ్యమంత్రిని ఆయనకు ముందు ఎవరినీ చూడలేదు. 1996లో కోనసీమను భారీ తుపాను అతలాకుతలం చేసినప్పుడు, ఆయన నవ్యాంధ్ర పగ్గాలు చేపట్టాక హుద్‌హుద్, తిత్లీ వంటి తుపానులు ఉత్తరాంధ్రలో బీభత్సం సృష్టించినప్పుడు ఆయన వారం, పది రోజులపాటు అక్కడే మకాం వేసి పరిస్థితి చక్కదిద్దాకే వెనుతిరిగారు.

**అకుంఠిత దీక్ష... తిరుగులేని దార్శనికత**

అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ పరిపాలనను పరుగులు పెట్టించారు. సంక్షోభం నుంచి అవకాశాలు సృష్టించుకోవాలన్నది చంద్రబాబు తరచూ చెప్పే మాట..! చెప్పడమే కాదు... దాన్ని ఆయన ఆచరణలో చూపించారు. 2014లో రూ.16వేల కోట్ల ఆర్థిక లోటుతో, రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన... అత్యంత వేగంగా పరిస్థితులను గాడిలో పెట్టారు. ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయాల్సిన అవసరం లేకుండా రాజధాని అమరావతి నిర్మాణానికి రైతుల నుంచి భూసమీకరణ విధానంలో రెండు నెలల్లోనే 33వేల ఎకరాలు సమీకరించిన ఘనత ఆయనకే దక్కుతుంది. 2023 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోని మూడు అగ్రశ్రేణి రాష్ట్రాల్లో ఒకటిగా, 2029కి దేశంలోనే అగ్రశ్రేణి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. అదే సమయంలో సామాజిక పింఛన్లను రూ.2వేలకు పెంచడం, అన్న క్యాంటీన్లు, ఆదరణ వంటి కొన్ని పదుల సంక్షేమ కార్యక్రమాల్ని అమలుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉండగా... రాష్ట్ర అభివృద్ధికి విజన్-2020 తయారుచేశారు. విద్య ఒక్కటే పేదరికాన్ని పారదోలే ఆయుధమని గ్రహించి.. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటుచేశారు. ఆ తర్వాత కాలంలో హైదరాబాద్ ఐటీ హబ్‌గా మారడానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి వేలసంఖ్యలో ఐటీ నిపుణులు తయారవడానికి దోహదం చేసింది ఆ దార్శనికతే..! హైదరాబాద్ నగరాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఐటీ హబ్‌గా మార్చడంతో పాటు, ఐఎస్‌బీ, ఐఐఐటీ వంటి అనేక అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థల్ని ఏర్పాటు చేశారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలను ఆహ్వానించి, వారికి విందులో ఆయన స్వయంగా వడ్డించేవారు. అప్పుడే ఆయనకు రాష్ట్రానికి 'సీఈఓ' అని పేరు వచ్చింది. అప్పటికి పారిశ్రామిక ర్యాంకులలో 22వ స్థానంలో ఉన్న ఏపీ... ఆయన కృషి వల్ల నాలుగో స్థానానికి ఎగబాకింది. ఆయన నవ్యాంధ్రలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు కూడా... ఐఎస్‌బీ వంటి సంస్థలు ప్రత్యేక ఉత్సవాలకు ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానించాయంటే ఆయన వేసిన ముద్ర ఎలాంటిదో అర్థమవుతుంది.

**నవ్యాంధ్ర రూపశిల్పి**

రాష్ట్ర విభజనతో హైదరాబాద్ వంటి మహా నగరాన్ని కోల్పోయి, ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు లేక, ఆర్థిక లోటుతో భవిష్యత్తుపై అనిశ్చితి మేఘాలు ముసురుకున్న పరిస్థితుల్లో... రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు పెద్ద దిక్కయ్యారు..! ఆయన అపార పరిపాలనా అనుభవం, దార్శనికత, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన పడే తపన.... రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడతాయని ప్రజలు బలంగా నమ్మారు. 2014లో రాష్ట్ర పాలనా పగ్గాలు ఆయనకు కట్టబెట్టారు. చంద్రబాబు అహరహం శ్రమించారు. రాజధాని అమరావతి నిర్మాణానికి అంకురార్పణ చేసి, నిర్మాణం పరుగులు పెట్టించారు. పట్టిసీమ ప్రాజెక్టును శరవేగంగా పూర్తిచేశారు. కరవు సీమ... రాయలసీమకు సాగునీరు అందించారు. పట్టుబట్టి పోలవరం ప్రాజెక్టును 70 శాతానికి పైగా పూర్తిచేశారు. గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పించారు. కియా వంటి భారీ పరిశ్రమల్ని, రూ.వేల కోట్ల పెట్టుబడుల్ని తెచ్చారు. అంతర్జాతీయంగా రాష్ట్రానికి ఒక మంచి బ్రాండ్ ఇమేజ్ కల్పించారు. సులభతర వాణిజ్యంలో రాష్ట్రాన్ని నం.1 స్థానంలో నిలిపారు. 22 మిలియన్ యూనిట్ల కరెంటు లోటుతో ఉన్న రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ కలిగిన రాష్ట్రంగా మార్చారు. దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాల్లో ఒక సీఈఓలానే రాష్ట్రంలో ఉన్న పెట్టుబడుల అవకాశాల్ని వివరించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడుల సదస్సులు నిర్వహించారు. కాలికి బలపం కట్టుకుని అనేక దేశాలు తిరిగి పెట్టుబడులు తీసుకొచ్చారు. ఆయన కృషి ఫలితంగానే.. ఐటీ, ఆటోమొబైల్, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో అనేక పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. కియా, హీరో మోటార్స్, ఇసుజు, అశోక్ లేలాండ్, హెచ్‌సీఎల్, ఏషియన్ పెయింట్స్, బెర్జర్ పెయింట్స్, రామ్‌కో, ఫ్లోరా సిరామిక్స్, అపోలో టైర్స్ వంటి అనేక పరిశ్రమలు, సెల్‌ఫోన్ తయారీ కంపెనీలు రాష్ట్రానికి తరలి వచ్చాయి. రాష్ట్ర తలసరి ఆదాయం 15% పెరిగింది. జీఎస్‌డీపీ వృద్ధి రేటు 11.2% మేర నమోదైంది. సేవారంగంలో 29%, పారిశ్రామిక రంగంలో 9% వృద్ధి రేటు నమోదయ్యాయి.

**అంతర్జాతీయ ఖ్యాతి**

ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెబితే... వారిలోని ఆత్మవిశ్వాసాన్ని, ప్రతిభా పాటవాల్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన నాయకుడిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారు. రాజకీయ నాయకుల్లో ఐటీ జ్ఞానిగా, ఈ-గవర్నెన్స్‌ను ప్రజలకు పరిచయం చేసిన దార్శనికుడిగా ఆయనకు పేరుంది. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నప్పుడు 1998లో అమెరికాలోని ఇలినాయి గవర్నర్ జిమ్ ఎడ్గార్ చంద్రబాబు గౌరవార్థం సెప్టెంబరు 24వ తేదీని 'నాయుడు డే'గా ప్రకటించారంటే ఆయన విజన్‌ను అర్థం చేసుకోవచ్చు. ఆయన సీఎంగా ఉండగానే అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, బ్రిటన్ ప్రధాని టోనీ బ్లెయిర్, సింగపూర్ ప్రధాని, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ వంటివారు ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించారు. బిల్‌గేట్స్ వెంటపడి, ఒప్పించి మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించేలా చంద్రబాబు చేసిన కృషి అందరికీ తెలిసిందే..! పలు పత్రికలు ఆయన చేసిన కృషికి అనేక బిరుదులు ఇచ్చాయి. 'ఐటీ ఇండియన్ ఆఫ్ ద మిలేనియం'గా, 'బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్', 'సౌత్ ఏషియన్ ఆఫ్ ద ఇయర్' వంటి బిరుదులతో సత్కరించాయి. అమెరికాకు చెందిన ఒరాకిల్ కార్పొరేషన్ ప్రచురించే మాసపత్రిక ప్రాఫిట్ చంద్రబాబును 'హిడెన్ సెవెన్ వర్కింగ్ వండర్స్'లో ఒకరుగా అభివర్ణించింది. బీబీసీ... 'సైబర్ శావీ సీఎం' అని కొనియాడింది. సీఎన్ఎన్ వార్తా సంస్థ 'సీఈఓ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' అని ప్రశంసించింది.

**ఆయన చేతుల్లోనే రాష్ట్ర పునర్నిర్మాణం**

విభజనతో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన దగా కంటే... 2019 నుంచి ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టమే ఎక్కువన్నది చంద్రబాబు తరచూ చెప్పే మాట..! జగన్ పాలనలో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టి, రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యత ఇప్పుడు చంద్రబాబుపై ఉంది. ఐదేళ్లపాటు ఆయన అలుపెరగకుండా శ్రమించినా... జగన్ వచ్చి ఒక్క ఛాన్స్ అనడంతో ప్రజలు ఆయనను నమ్మారు. చంద్రబాబు కంటే బాగా అభివృద్ధి చేస్తారేమోననుకుని 2019లో ఒక్క ఛాన్స్ ఇచ్చారు. ఐదేళ్ల విధ్వంసకర పాలన చూశాక.... చంద్రబాబు విలువేంటో, రాష్ట్రానికి ఆయన అవసరమేంటో గుర్తించారు. రాష్ట్ర విభజన కంటే ఐదేళ్ల జగన్ విధ్వంసక పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని తెలుసుకున్నారు. ఈసారి అసాధారణ సంఖ్యలో సీట్లు కట్టబెట్టి, కనీవినీ ఎరుగని మెజారిటీలతో కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబుకు మరోసారి పట్టం కట్టారు. ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు చేతుల్లోనే ఉంది..! రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యత ఆయన భుజస్కంధాలపై ఉంది. జగన్ పాలనలో అన్ని వ్యవస్థలూ విధ్వంసమయ్యాక... ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యాక... వచ్చే ఐదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించడం నల్లేరు మీద బండి నడక కానేకాదు. దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టడం, తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి, ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడం అంత ఆషామాషీ కాదు..! ఈ నేపథ్యంలో నేడు ఆయన ముఖ్యమంత్రిగా నాలుగోసారి పాలన పగ్గాలను స్వీకరించారు. సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతూకం పాటిస్తూ పాలనా రథాన్ని పరుగులు పెట్టించేందుకు సిద్ధమయ్యారు.

## ఏపీని నవశకం దిశగా నడిపించేందుకు సంపూర్ణంగా కట్టుబడి ఉన్నాం: ప్రధాని మోదీ

స్పందించారు.

"ఏపీలో కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకార వేడుకకు హాజరయ్యాను. ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబుకు, మంత్రులుగా ప్రమాణం చేసిన ఇతరులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఏపీకి ఉజ్వలమైన భవిష్యత్తును అందించేందుకు, మరింత అభివృద్ధి దిశగా నడిపించేందుకు, టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉంది. యువత ఆశలను ఈ ప్రభుత్వం నెరవేర్చుతుంది" అని స్పష్టం చేశారు.

## వసతి గృహాల్లో దోమల నివారణ మందు స్ప్రేయింగ్ పూర్తి

దోమల మందు స్ప్రేయింగ్ చేయించడం జరిగిందని తద్వారా పాఠశాలలు ప్రారంభం నాటికి దోమల ప్రభావం తగ్గి విద్యార్థుల్లో సీజనల్ జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు.ఇప్పటికే మలేరియా ప్రభావిత గ్రామాల్లో మొదటి విడత దోమల మందు పిచికారీ కొనసాగుచున్నదనీ,287 గ్రామాల్లో పూర్తి కావచ్చిందని ఇంకా 114 గ్రామాల్లో జరగనున్నదని తెలిపారు. వసతి గృహాల పరిధిలో వైద్య సిబ్బంది వద్ద అవసరమైన జ్వర నిర్ధారణ పరీక్షలు,మందులు అందుబాటులో ఉంచాలని,పలు గ్రామాల నుండి హాస్టల్స్ లో చేరబోయే విద్యార్థుల ఆరోగ్యం పై వైద్య సిబ్బంది దృష్టి సారించాలన్నారు.

## ఆధార్ - రేషన్ కార్డు అనుసంధానం గడువు 3 నెలలు పొడిగింపు

డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పోర్టల్‌కు వెళ్లి link Aadhaar with the active ration card ఆప్షన్‌ను ఎంచుకోండి. రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ నంబర్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి. ఆ తర్వాత మీ మొబైల్ ఫోన్‌కి వచ్చే ఓటీపీని ఎంటర్ చేయడంతో ఆధార్ అనుసంధానం పూర్తవుతుంది.

## ఒడిశా సీఎంగా మోహన్ చరణ్ మాఝీ ప్రమాణస్వీకారం

ఎన్నికల్లో 147 స్థానాలకు గాను 78 సీట్లు బీజేపీ గెలుచుకోవడంతో 24 ఏళ్ల బీజేడీ పాలనకు తెరపడింది.

# బాధ్యతలు స్వీకరించిన ఎన్‌డిఏ ప్రభుత్వం



**విజయనగరం:** రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం బుధవారం బాధ్యతలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు ప్రముఖులు, కేంద్ర మంత్రులు, కేంద్ర రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో, నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రివర్గ సహచరులచేత, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయించారు. గన్నవరం సమీపంలోని కేసరిపల్లిలో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని, జిల్లా అంతటా మున్సిపల్, మండల కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. విజయనగరం జిల్లా నుంచి కొండపల్లి శ్రీనివాసరావు, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి గుమ్మడి సంధ్యారాణి మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయడంతోపాటు, రహస్య పరిరక్షణ ప్రమాణ స్వీకారాలు కూడా పూర్తి చేశారు.

రాష్ట్ర మంత్రి వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఎస్.డి.సి సుమబాల, జెడ్పీ సీఈవో శ్రీధర్ రాజా, డీఈవో ప్రేమ్ కుమార్, సీపీఓ పీ.బాలాజీ, జెడిఏ వి.టీ.రామారావు, జేడి ఏహెచ్ డాక్టర్ విశ్వేశ్వర రావు, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ స్పెషల్ ఆఫీసర్ నిర్మాలాదేవి, అధికారులు, ఏపిఎంఐపి పిడి లక్ష్మి నారాయణ, ట్రాన్స్ కో ఎస్.ఈ. లక్ష్మణరావు, సివిల్ సప్లైస్ డిఎం మీనా కుమారి, మైన్స్ ఏడి పూర్ణ చంద్రరావు, ఐ.అండ్.పీ.ఆర్ ఏడి డి.రమేష్ తదితర అధికారులు, ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు తిలకించారు. ఆనంద గజపతి ఆడిటోరియంలో కూడా ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, ఎంపిడిఓ గంటా వెంకటరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా, మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవంలో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేయగా సంబంధిత క్రతువును ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా ప్రజలు, అధికారులు వీక్షించారు. జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. ఆసాంతం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఆయనతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల పరిధిలో ఏడు చోట్ల ప్రత్యక్ష ప్రసార కేంద్రాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేయగా స్థానిక ప్రజలు, అధికారులు కార్యక్రమాన్ని వీక్షించారు. ఆయా కేంద్రాల్లో ప్రజలు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు వేశారు. తాగునీటి వసతి కల్పించారు. సంబంధిత క్రతువుని సవ్యంగా నిర్వహించేందుకు అనుగుణంగా నోడల్ అధికారులను, సహాయక నోడల్ అధికారులను నియమించారు. మొత్తం క్రతువుని ఇతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ పర్యవేక్షించారు.

# తెలుగుదేశం సంబరాలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర నూతన కూటమి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భం గా తగరపువలస లో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. జీవీఎంసీ 2 వ డివిజన్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముందుగా ప్రధాన రహదారి తాతా థియేటర్ వద్ద గల ఎన్ టి ఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ ను కత్తిరించి, బాణాసంచా కాల్చి కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భం గా వారు జోహార్ ఎన్ టి ఆర్, జయహో టీడీపీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ బిగ్గరగా నినాదాలు చేసారు. కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు బి నీలకంఠం, ఉపాధ్యక్షులు జె గణేష్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి జోగా సన్యాసిరావు, డి అప్పలనారాయణ, తెలుగు మహిళలు తాడిశెట్టి పద్మ, మొటూరి కనక రత్నం తదితరులు పాల్గొన్నారు.

# "కేసరపల్లి నేను నినాదం తో మారు మోగింది"

కేసరపల్లి లో కొలువు దీరిన నారా వారి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఎన్ఏడీ కొత్త కూటమి, అందరి హర్షాతిరేకాల నడుమ.

నేను అన్న శపథం నిశ్శబ్దాన్ని ఛేధించింది.

కార్యకర్తల, సభికుల ఆనందోత్సాహానికి అవధులు లేవు. ఆలింగనాలు, ఆప్యాయతలు, భావోద్వేగాలు, సాష్టాంగ నమస్కారాలు చోటు చేసుకున్నాయి.

అతిథులు గా విచ్చేసిన అమిత్షా, జేపీ నడ్డా, చిరంజీవి, రజనీ కాంత్, పన్నీర్ సెల్వం, వెంకయ్య నాయుడు, మాజీ ఎస్సీ ప్రధాన న్యాయమూర్తి ఇత్యాది పెద్దల నడుమ 4వ సారి ముఖ్యమంత్రిగా నారా వారి ప్రమాణ స్వీకారోత్సవం గవర్నర్ చే కడు కన్నుల పండుగ గా జరగడం అందునా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో, ఇరువురి ఆలింగనాలతో అందరినీ ఆశ్చర్య చకితులను గురి చేసాయి.

ముచ్చటగా ముగ్గురు మహిళలకు మంత్రి వర్గంలో చోటు హర్షనీయం.

మరొక ప్రత్యేకత ప్రధాని తో పాటు సీఎం దంపతులు గవర్నర్ దంపతులు తండ్రితనయులు బావ, బావ మరుదులు (వియ్యంకులు) బావ, మరదలు అన్నదమ్ములు (మెగా బ్రదర్స్) అమరావతి రైతుల ఆనందానికి అవధులు లేవు.

అమరావతి అభివృద్ధికి అప్పుడే శ్రీకారం చుట్టడం హర్షనీయం.

నూతన ప్రభుత్వానికి అందరం స్వాగతిస్తూ అభినందనలు అందచేద్దాం, మన వంతు సహకరిద్దాం.



డా. నందూరి రామక్రిష్ణ



విశాఖ సమాచారమ్
గురువారం 13-06-2024

## పంచభక్ష్యములంటే ఏమిటి? అవి ఏవి?

పంచభక్ష్యములు అంటే భక్ష్యం, భోజ్యం, లేహ్యం, చోష్యం, పానీయం.

1. **భక్ష్యము** = నమిలి తినేది - పూర్ణాలు, పండ్లు, గారె, అప్పము వంటివి
2. **భోజ్యము** = చప్పరిస్తే కరిగిపోయేది - (అన్నం, పులిహోర, దధ్యోదనం వంటివి)
3. **చోష్యము** = పీల్చుకునేది/జుర్రుకునేది, చూషణ ఉత్పన్నం - పాయసం, రసం, సాంబార్, జ్యూస్ లాంటివి
4. **లేహ్యము** = నాక్కుంటూ తినదగినది, నాకి భుజింపఁదగిన వ్యంజనవిశేషము - తేనె, బెల్లం పాకం లాంటివి
5. **పానీయము** = త్రాగేది - నీళ్ళు, కషాయం, పళ్ల రసం వంటివి

భక్ష్యం అన్నా భోజ్యం అన్నా "తినదగినది" (''ఎడిబుల్'') అనే నిఘంటుకారుడు చెప్పేడు. కానీ ఈ రెండింటి మధ్య తేడా చాలా స్వల్పంగా వుంటుంది. భక్ష్యం అంటే కొరికి తినేది (గారె, అప్పము వంటివి), భోజ్యం అంటే కొరకకుండా నమలి మింగేది (పులిహోర, దధ్యోదనం వంటివి) అని అర్థం చేసుకోవచ్చు.

లేహ్యం అంటే నాకి భుజింపఁదగిన వ్యంజన విశేషము. కల్క ద్రవ్యములుచేర్చి ముద్దగా చేసిన మందులను సాధారణంగా ఆయుర్వేద దుకాణాలలో లభించే తేనె వంటి పదార్థాలను లేహ్యాలుగానే పిలుస్తుంటాం. 'లేహ్యం వాడుతున్నాం' అని వాడుకలో కూడా ఉపయోగిస్తుంటారు. తమిళంలో లేగియమ్ అని మరుస్డు అని దీన్ని పిలుస్తారు. కన్నడంలో కూడా లేహ్యం అనే అంటారు. నెక్కువ ఔషది అని మరో పేరు. Food or Medicine that is licked or sipped, an electuary, syrup, lambative.

చోష్యం అంటే పీల్చదగ్గది లేదా జుర్రుకోడానికి వీలైనది.

పానీయం అంటే Drinkable. త్రాగదగినది అని అర్థం. పానము నుంచి ఉత్పన్నమైన పదం ఇది. కన్నడం లో పానకవు అని తమిళంలో కుడినీర్ అని వాడతారు.

ఈ ఐదు రకాల ఆహారాలను రోజూ తీసుకోలేము. కానీ పండగల సందర్భాలలలో వీటన్నింటినీ తీసుకొంటారు. కనుక వీటిని పంచభక్ష్యాకు అంటారు. ప్రతీదానికి ఒక శాస్త్రీయ కారణం ఉంది.

భక్ష్యం / భోజ్యం - పళ్లు గట్టిగా అవటానికి, బలం చేకూరుస్తుంది

చోష్యం - ఆకలి పెంచి, జీవక్రియకి దోహదపడుతుంది

లేహ్యం - మల్టీ విటమిన్ వంటిది

పానీయం - జీర్ణ క్రియకి ఉపయోగకారి.

ఆహారాన్ని తిన్నామా కడుపునింపుకున్నామా అన్న పద్ధతిలో కాకుండా వండటం నుంచి వడ్డించటం వరకూ కొన్ని శాస్త్రీయ ప్రాతిపదికలను ఏర్పరచారు. కుంతకాలు, రదనికలూ, అగ్రచర్వణకాలు, చర్వణకాలు అనే నాలుగు రకాల దంతాలతో మిశ్రమ ఆహారాన్ని తీసుకోగలిగేందుకు అనుకూలమైన దంత విన్యాసమూ, నోటి కుహరపు అమరిక కలిగివున్న మానవునికి శక్తినిచ్చేందుకు మాత్రమే కాకుండా రుచికూడా కలిసి తృప్తిని అందిచాలని, ఆయుర్వేద శాస్త్రాన్ని మేళవించి కలగలపిన ఆహార దినుసులతో తెలియకుండానే ఆరోగ్య సంరక్షణ చేసుకునేలా ఆహార చట్రాన్ని రూపొందించారు. వీటి విశేషాలను లోతుగా పరిశీలించినపుడు కొంత ఆశ్చర్యం కలగక మానదు.

అంతే కాదు ఏ పదార్థాన్ని ఎటువంటి వాటిలో వడ్డించాలి, తినే వారి చేతికి ఏ దిశగా వడ్డించాలి, ఎంత మేర వడ్డించాలి, తినే పద్దార్థాన్ని బట్టి వాటి క్రమం ఎలా వుండాలి - లాంటి నియమాల వెనుక ఏదో ఒకరకంగా ఏర్పడటం కాక తార్కికమైన, అర్థవంతమైన క్రమం వుండటం గొప్పవిషయం.

నిజానికి వీటిని ఒక్కక్కటిగా పరిశీలిస్తూ ఆధునిక కేటరింగ్ బేసిక్ నిబంధనలు ఏమి చెబుతున్నాయి? వైద్య శాస్త్రం, పోషణాధారిత గ్రంధాలు ఏం చెపుతున్నాయి - అనే అంశాలను పరిశీలించుకుంటూ వెళితే అదో ప్రత్యేకాంశం అయ్యేలా వుంది.


దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్
www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

**బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం.: డివై.సిఇ/జిఎస్/ఎస్‌సి/06-07 & ఇపిఎస్-01-2024/ఓటి తేది : 10-06-2024**

PUB/0552

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఈ- టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం.: 1 ఈ-టెండరు నెం.: 05_జిఎస్_ఎస్‌సి_24_ఓటి. పని పేరు : SW-I: సుల్తానాబాద్ యార్డు అప్‌గ్రేడేషన్ చేయుట- భూమి చదును చేయుట, ప్రస్తుతం గల వంతెనలు పొడిగించుట, బిజి ట్రాక్ నిర్మించి లింక్ చేయుట, క్రాసింగ్‌లు మరియు పాయింట్లు అసెంబ్లింగ్ ఇన్‌సెర్షన్ చేయుట, స్టోన్ బ్యాలాస్ట్ సరఫరా, లీడింగ్ మరియు డంపింగ్, స్టేషన్ భవనం నిర్మాణము, ప్లాట్‌ఫారం నిర్మాణము మరియు ఇతర స్వల్పకాలిక పనులు. పెడిపిఎల్-ఎన్‌జెడ్‌బి సెక్షన్‌లో సుల్తానాబాద్ యార్డును అప్‌గ్రేడేషన్ చేయుట. SW II: కొత్త క్రాసింగ్ స్టేషన్ పోడూరు ఏర్పాటు చేయుట- భూమి చదును చేయుట, ప్రస్తుతం గల వంతెనలు పొడిగించుట, బిజి ట్రాక్ నిర్మించి లింక్ చేయుట, క్రాసింగ్‌లు మరియు పాయింట్లు అసెంబ్లింగ్ ఇన్‌సెర్షన్ చేయుట, స్టోన్ బ్యాలాస్ట్ సరఫరా, లీడింగ్ మరియు డంపింగ్, స్టేషన్ భవనం నిర్మాణము, ప్లాట్‌ఫారం నిర్మాణము మరియు ఇతర స్వల్పకాలిక పనులు. పెద్దపల్లి-నిజామాబాద్ సెక్షన్‌లో నూకపల్లి మల్లియాల్ మరియు గంగాధర నడుమ ప్రతిపాదిత కొత్త క్రాసింగ్ స్టేషన్ నిర్మించుట. అంచనా టెండరు విలువ: రూ. 24,41,23,385/- ధరావత్తు: రూ. 13,70,600/- పూర్తి చేయు కాలము: 09 నెలలు బిడ్ మూసివేయు తేది : 04-07-2024.

వ.నెం.: 2 ఈ-టెండరు నెం.: 06_జిఎస్_ఎస్‌సి_24_ఓటి. పని పేరు : సికింద్రాబాద్ డివిజన్ జిఎస్‌యు-కాజీపేట్-బల్హార్ష సెక్షన్ హసన్‌పర్తి రోడ్డు-ఉప్పల్-జమ్మి కుట్ట స్టేషన్ల నడుమ ప్రతిపాదిత కొత్త రెండువరుసల రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకు సంబంధించి ఎల్.సి. నెంబర్లు : 9,11,15,16 & 17లను బౌ స్ట్రింగ్ స్టీల్ గర్డర్‌తో రైల్వే స్పాన్‌పై ఆర్‌సిసి డెక్ స్లాబ్ మరియు ప్రీకాస్ట్ పిఎస్‌సి గర్డర్లు/స్లాబ్‌లు/ఆర్‌ఈ వాల్ ప్రీ కాస్ట్ పియర్ కాప్‌లు ఓవర్ క్యాస్ట్-ఇన్-సిటు పియర్స్ / ఎల్‌హెచ్‌ఎస్ వెంబడి అబట్‌మెంట్‌లతో అప్రోచ్‌ల ఏర్పాటు. అంచనా టెండరు విలువ: రూ. 142,35,27,646/- ధరావత్తు: రూ. 72,67,600/- పూర్తి చేయు కాలము: 18 నెలలు బిడ్ మూసివేయు తేది : 18-07-2024.

వ.నెం.: 3 ఈ-టెండరు నెం.: ఈపీసీ_01_జిఎస్_ఎస్‌సి_24_ఓటి. పని పేరు : దక్షిణ మధ్య రైల్వే యొక్క సికింద్రాబాద్ డివిజన్ యందలి హైదరాబాద్ రైల్వేస్టేషన్‌ను మాడ్యూలర్ కాన్సెప్ట్ ఆన్ ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కనస్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో మేజర్ అప్‌గ్రేడేషన్ చేయుట. అంచనా టెండరు విలువ: రూ. 306,73,75,226/- ధరావత్తు: రూ. 1,53,36,900/- పూర్తి చేయు కాలము: 24 నెలలు బిడ్ మూసివేయు తేది : 17-07-2024.

1. టెండరు దారులు ఈ-టెండరింగ్ విధానంలో మాత్రమే పాల్గొనవలెను. మ్యాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
2. బొత్సాహిక టెండరుదారులందరూ ధరావత్తును ఆన్‌లైన్ చెల్లింపు ద్వారా మాత్రమే చేయవలసిందిగా కోరడమైనది.
3. ఏ కారణము చూపకయే ఈ టెండరును రద్దు చేసుకొను అధికారము రైల్వే పొందుపరచుకొని యున్నది.
4. బొత్సాహిక టెండరుదారులందరూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపు సంఖ్యను పొంది ఆఫర్‌తో బాటుగా సమర్పించవలసిందిగా సూచించడమైనది.

డిప్యూటీ. చీఫ్ ఇంజనీర్/ గతి శక్తి/ సికింద్రాబాద్

A0706

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


# జిల్లాలో 1,28,198 మందికి స్టూడెంట్ కిట్స్



విజయనగరం: ఈ నెల 13 నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రారంభించిన రోజు నుండే విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేయడానికి సిద్ధం చేసినట్లు జిల్లా విద్యా శాఖాధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. మంగళవారం నాటికీ 20 శాతం వరకు నోట్ పుస్తకాలు, టెక్స్ట్ పుస్తకాలు, బెల్ట్, షూస్ తదితర సామాగ్రి పాఠశాలలకు చేరవేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1,28,198 మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ రూపంలో యూనిఫారాలు, షూస్, సాక్స్, బెల్ట్, స్కూల్ బాగ్, నోట్ పుస్తకాలు, టెక్స్ట్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 1 వ తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీ, 6 వ తరగతి విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ డిక్షనరీ లను కూడా అందించనున్నట్లు తెలిపారు. మొత్తం కిట్లు రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో జిల్లాకు చేరనున్నాయని, ఎప్పుడు వచ్చినవి అప్పుడు వెంట వెంటనే పాఠశాలలకు తద్వారా విద్యార్థులకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు.

## కువైట్ లో భారీ అగ్నిప్రమాదం... మృతుల్లో భాతీయులు!



కువైట్ లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 41 మంది మరణించగా.. మరో 50 మందికిపైగా తీవ్ర గాయాలపాలైనట్లు తెలుస్తుంది. ఇలా మృతి చెందినవారితో పాటు, గాయపడినవారిలోనూ ఎక్కువమంది భారతీయులు ఉన్నారని చెబుతున్నారు. ఇందులో ప్రధానంగా కేరళ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ కు చెందినవారు ఉన్నారని అంటున్నారు.

కువైట్ లోని ఓ ఆరు అంతస్తుల బిల్డింగ్ లో బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగినట్లు స్థానిక మీడియా తెలిపింది. అయితే... ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం వెల్లడించలేదు. అయితే ప్రస్తుతానికి మంటలు మాత్రం అదుపులోకి వచ్చినట్లు తెల్లుస్తుంది. ఈ సందర్భంగా ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తులు ఆదేశించారు ఆ దేశ ఉప ప్రధాని ఫహాద్ యూసఫ్ అల్ సబా.

ఇదే సమయంలో ఆ బిల్డింగ్ యజమాని పైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెబుతున్నారు. ఈ బిల్డింగ్ ను కార్మికులను ఉంచడానికి ఉపయోగించారని.. అక్కడ పెద్ద సంఖ్యలో కార్మికులు ఉన్నారని.. వారిలో చాలామందిని రక్షించామని.. అయితే మంటలు బాగా వ్యాపించడం, దట్టమైన పొగ అలుముకోవడంతో చాలా మంది మరణించారని పోలీసులు వెల్లడించారు!

మరోపక్క ఈ ఘటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు 40 మంది మరణించగా.. 50మందికి పైగా బాధితుల్లు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చేరినట్లు తెలిసిందని వెల్లడించారు.

ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన... విషయం తెలిసిన వెంటనే కువైట్ లోని ఇండియన్ ఎంబసీ అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. అయితే ఈ ఘటనపై స్థానిక అధికారుల నుంచి పూర్తి సమాచారం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రమంత్రులు-శాఖలు

1. కొణదెల పవన్‌కళ్యాణ్
ఉప ముఖ్యమంత్రి, హోంశాఖ
2. నారా లోకేష్-
ఐటీ, పరిశ్రమలు
3. కె. అచ్చెంనాయుడు
పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి
4. వంగలపూడి అనిత
విద్యా, మానవ వనరులు, పర్యాటకం
5. కొల్లు రవీంద్ర
సాంఘిక సంక్షేమం
6. నాదేండ్ల మనోహర్
వైద్య, ఆరోగ్యశాఖ
7. పి.నారాయణ
పురపాలక శాఖ
8. సత్యకుమార్
దేవాదాయ ధర్మాదాయ శాఖ
9. డా. ఎన్.రామానాయుడు
పౌరసరఫరాలు
10. ఎన్.ఎం.డి. ఫరూఖ్
మైనార్టీ సంక్షేమం
11. ఆనం రామనారాయణరెడ్డి
రెవెన్యూ శాఖ
12. పయ్యావుల కేశవ్
ఆర్థిక శాఖ మరియు శాసనసభ వ్యవహారాలు
13. అనగాని సత్యప్రసాద్
విద్యుత్ శాఖ
14. పార్థసారధి
వ్యవసాయం
15. డి.బి. వీరాంజనేయ స్వామి
సాంఘిక సంక్షేమం
16. గొట్టిపాటి రవికుమార్
గనులు
17. కందుల దుర్గేష్
రోడ్లు, భవనాలు
18. గుమ్మడి సంధ్యారాణి
గిరిజన సంక్షేమం
19. బి.సి. జనార్ధనరెడ్డి
గృహనిర్మాణం
20. టి.జి.భరత్
క్రీడలు
21. ఎస్.సవిత
మహిళా సంక్షేమం
22. వాసంశెట్టి సుభాష్
ఎక్సైజ్
23. కొండపల్లి శ్రీనివాస్
రవాణాశాఖ
24. ఎం.రాంప్రసాద్‌రెడ్డి
కార్మికశాఖ
25. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
మిగిలిన అన్ని శాఖలుగా భావిస్తున్నారు. పూర్తిగా నిర్ధారణ కావలసి ఉంది.

# మంత్రివర్గంలో చోటు దక్కని విశాఖ

## నిరాశలో ఎంఎల్‌లు, అభిమానులు





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం రాష్ట్ర కూటమి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రులుగా పవన్ కళ్యాణ్, నారా లోకేష్, అచ్చెన్నాయుడు ఇతర కూటమి ఎం ఎల్ ఏ లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసారు. దీనితో రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడడం తో ప్రధాని మోడీ తో సహా కేంద్రమంత్రులు, ప్రముఖులు పెద్దలు, అభిమానులు, ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేసి నూతన కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడం తో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయాని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.











**మంత్రి వర్గం లో చుట్టు దక్కించుకోలేని విశాఖ:** తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన నేత, మంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకుల సలహాలతో మంత్రివర్గాన్ని కూర్పు చేసారు. కొత్త మంత్రి వర్గం బాగానే ఉన్నది. అయితే 2019 లో విశాఖ నగరం నుండి 4గురు టీడీపీ ఎం ఎల్ లు గెలిచారు. ప్రస్తుతం (2024 ఎన్నికలు) విశాఖలో భీమిలో విశాఖ తూర్పు, పశ్చిమ, దక్షిణం, ఉత్తరం( బీజేపీ), గాజువాక, పెందుర్తి తో సహా ఉమ్మడి విశాఖ లో మొత్తం 13 స్థానాలలో ను కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. వీరిలో రాష్ట్రం లో నే అత్యధికం గా సుమారు 95 వేల ఓట్ల మెజార్టీ తో గెలుపొందిన గాజువాక ఎం ఎల్ ఏ పల్లా శ్రీనివాసరావు( టీడీపీ) చరిత్ర సృష్టించారు. రెండవ స్థానం లో నిలిచిన భీమిలి తెలుగుదేశం ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు 92401 ఓట్లు సాధించి రికార్డ్ సృష్టించారు. రాష్ట్రం లోనే అత్యధిక ఓట్లు సాధించిన ఎం ఎల్ ఏ లు విశాఖ వారే కావడం, అత్యధిక స్థానాలు 15 లో 13 గెలుపొంది తెలుగుదేశం పార్టీ కూటమి 164 స్థానాలు పొందడానికి దోహద పడింది. అయితే తాజా మంత్రి వర్గం లో తప్పక స్థానం దక్కుతుందని ఆశించిన సీనియర్ తెలుగుదేశం నాయకులు నర్సీపట్నం ఎం ఎల్ ఏ చింతకాయల అయ్యన్న పాత్రుడు, తన స్థానం కాకపోయినా అధిష్టానం సూచనతో మాడుగులనుండి పోటీ చేసి గెలుపొందిన ఎం ఎల్ ఏ బండారు సత్యనారాయణ మూర్తి, విశాఖ తూర్పు ఎం ఎల్ ఏ వెలగపూడి రామకృష్ణ బాబు, అత్యధిక ఓట్లు మెజార్టీ సాధించిన గాజువాక ఎం ఎల్ ఏ పల్లా శ్రీనివాసరావు ( అత్యధిక ఓట్ల మెజార్టీ సాధించిన సందర్భం గా చంద్రబాబు అభినందించడం తో తప్పక మంత్రి పదవి వస్తుందని భావించారు, భీమిలి ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు, బీజేపీ ఉత్తరం ఎం ఎల్ ఏ విష్ణు కుమార్ రాజు, అనకాపల్లి నుండి గెలుపొందిన జనసేన ఎం ఎల్ ఏ కొణతాల రామకృష్ణ లు తప్పక మంత్రి పదవి వస్తుందని వారితో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కూడా భావించారు.

అయితే వారందరి అంచనాలు, భావనలు తప్పని ఋజువు చేస్తు అధినాయకత్వం వారికి మొండి చేయి చూపించింది. ఉమ్మడి విశాఖ లో ఒక్క పాయకారావుపేట ఎం ఎల్ ఏ వంగలపూడి అనిత కు మాత్రమే మంత్రి వర్గం లో చోటు దక్కింది. ఇది ఇలావుంటే పక్కనే ఉన్న విజయనగరం జిల్లా నుండి ఇద్దరికి( సాలూరు, గజపతినగరం) మంత్రి వర్గం లో స్థానం దక్కడం తో విశాఖ విషయం లో అధిష్టానం ఎందుకు మొండి చేయి చూపిందో అర్థం కావడం లేదని సదరు ఎం ఎల్ ఏ లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రానికి కీలక నగరం, ఆర్థిక రాజధానిగా విశాఖ ను చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసినా అందుకు తగ్గట్లు ఎం ఎల్ ఎల్ లను మంత్రులుగా చేయవలసినది పోయి కేవలం ఒక్కరికే ఇచ్చి సరిపెట్టడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే రెండో సారి మంత్రివర్గ విస్తరణ ఖాయం అని అందులో తమలో ఒకరిద్దరికి తప్పక స్థానం దక్కుతుందని వారు విశ్వసిస్తున్నారు. ఇక భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం రావడం, విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి కావడం, విశాఖ లో పరిశ్రమలు ఐటీ హబ్ ఏర్పాటు చేయనుండడం, ఇతర అభివృద్ధి పనుల దృష్ట్యా ముఖ్యమంత్రి తప్పక తమకు మంత్రి వర్గం లో స్థానం కల్పిస్తారని వారు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మరి వారి ఆశలకు, నమ్మకం కు అనుగుణం గా వారికి మంత్రి వర్గం లో చోటు కల్పించి విశాఖకు న్యాయం చేకూరుస్తారో లేదో వేచి చూడవలసిందే.

## ఈ డ్రింక్స్ ఖాళీ కడుపుతో తాగితే బరువు తగ్గడంతో పాటు, శరీరంలో చెత్త తొలగుతుంది..!



పేలవమైన జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, అనారోగ్యాల కారణంగా మన శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. మన బాడీలో టాక్సిన్స్ ఎక్కువైతే.. శరీర భాగాల పనితీరుపై ప్రభావం పడుతుంది. మనం ఆరోగ్యంగా ఉండటానికి, శరీరాన్ని క్లీన్ చేయడం చాలా అవసరం. డీటాక్సిఫికేషన్ మన రక్తాన్ని శుద్ధి చేస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. బాడీ డీటాక్సిఫికేషన్ హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, నిద్రను మెరుగుపరుస్తుంది, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. డిటాక్సిఫికేషన్ శరీర జీవక్రియను మెరుగుపరుస్తుంది. డీటాక్సిఫికేషన్ కిడ్నీలు, లంగ్స్, లివర్ వంటి ముఖ్యమైన అవయవాల్లో పేరుకున్న వ్యర్థాలను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. కొన్ని డిటాక్స్ డ్రింక్స్ మన శరీరంలోని వ్యర్థాలను తొలగించడానికి తోడ్పడతాయి. ఇవి టాక్సిన్స్ తొలగించడానికే కాదు, కేలరీలను తగ్గించి, బరువ తగ్గడానికీ సహాయపడతాయి.

**వట్టివేరు డ్రింక్..** వేసవి కాలం ప్రారంభం కాబోతుంది. మన బాడీని కూల్ చేసే డ్రింక్స్ మనం ఎక్కువగా ప్రిఫర్ చేస్తూ ఉంటాం. మన శరీరాన్ని కూల్ చేయడానికి వట్టివేరు డ్రింక్ అద్భుతంగా పని చేస్తుంది. ఇది శరీరానికి చలువ చేస్తుంది. ఇవి సహజసిద్ధంగా విష వ్యర్థాలు, విష సూక్ష్మక్రిములతో పోరాడుతుంది. వెట్టివేరులో ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడతాయి. వట్టి వేరు డ్రింక్ తాగితే శరీరంలోని ఫ్రీ రాడికల్స్ తొలగుతాయి. ప్రతి రోజు ఉదయం వట్టివేరును నీళ్లలో మరిగించి.. ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని టాక్సిన్స్ బయటకు వెళ్తాయి, బరువు కూడా తగ్గుతారు. నిద్రలేమి సమస్య నుంచీ ఉపశమనం లభిస్తుంది. వట్టివేరులోని యాంటీసెప్టిక్ గుణాలకు లివర్, కిడ్నీలోని వ్యర్థాలను ఫిల్టర్ చేసే సామర్థ్యం ఉంటుంది. ఈ డ్రింక్ బరువు తగ్గడానికీ సహాయపడుతుంది.

**ధనియాల టీ..** ధనియాల టీ జీర్ణఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ధనియాలలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ధనియాలలో పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్లు ఎ, కె , సి పుష్కలంగా ఉంటాయి. ధనియాలు.. మూత్రవిసర్జనకు సహాయపడతాయి. ఇవి శరీరంలో పేరుకున్న టాక్సిన్స్‌ను మూత్రం ద్వారా తొలగిస్తాయి. ధనియాలు.. జీవక్రియను నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే.. ఫైబర్ కడుపును నిండుగా ఉంచుతుంది. త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. ఇది మీరు రాత్రి 1 గ్లాస్ నీటిలో 2 చెంచాల ధనియాలు వేసి నానబెట్టండి. ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగితే మంచిది. ధనియాల టీ తాగిన తర్వాతా.. వర్కవుట్ చేస్తే శరీరంలోని వ్యర్థాలన్నీ చెమట ద్వారా బయటకు వెళ్లిపోతాయి.

**జీలకర్ర, నిమ్మరసం..** జీలకర్ర శరీర జీవక్రియను మెరుగుపరుస్తుంది. గట్ ఆరోగ్యానికి సహాయపడుతుంది. శరీరంలోని అదనపు క్యాలరీలను బర్న్ చేస్తుంది. జీలకర్రలోని గుణాలు.. శరీరంలోని అధిక కొవ్వును కరిగిస్తాయి. జీలకర్రలో పొటాషియం, కాల్షియం, కాపర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రాత్రి పూట ఒక గ్లాస్ నీటిలో 1 స్పూన్ జీలకర్ర వేసి నానబెట్టి. ఉదయాన్నే మరిగించి ఫిల్టర్ చేయండి. అది గోరువెచ్చగా అయిన తర్వతా, నిమ్మరసం వేసి ఖాళీకడుపుతో తాగండి.

**దాల్చిన చెక్క..** దాల్చిన చెక్క జీవక్రియలను యాక్టివ్ చేస్తుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్కలోని గుణాలు.. శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. .ఇవి ఆకలిని నియంత్రిస్తాయి,బరువు తగ్గడంలో తోడ్పడతాయి. దాల్చిన చెక్కలో విసెరల్ కొవ్వును కరిగిస్తుంది. జలుబు, అలర్జీలను నివారిస్తుంది. దాల్చిన చెక్కలోని యాంటీ-మైక్రోబయల్ లక్షణాలు.. మూత్రాశయ ఇన్ఫెక్షన్ల చికిత్సకు ఔషధంలా పనిచేస్తాయి.

**మెంతులు..** మెంతులలో ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, విటమిన్ బి6, ప్రొటీన్, ఫైబర్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు ఉంటాయి. ముఖ్యంగా మెంతులలోని సపోనిన్లు, ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తాయి. మెంతులను నీటిలో నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని వ్యర్థాలను.

## ఉదయాన్నే మీ చేతులు గట్టిగా మారి నొప్పి ఉంటోందా..



వయసు పెరిగే కొద్దీ వచ్చే సమస్యలో ఆస్టియో ఆర్థరైటిస్ కూడా ఒకటి. మహిళల్లో ఎక్కువగా ఈ సమస్య ఉంది. దీనికి కారణాలు స్పష్టంగా తెలియదు. అయితే, ఎక్కువ బువు కారణంగా ఈ సమస్య వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎంత బరువు ఉంటే అంతే ప్రమాదం ఉంటుంది. పెరిగిన బరువు కాళ్ళపై ఒత్తిడిని పెంచి సమస్యని తీవ్రంగా మారుస్తుంది. అదే విధంగా కొవ్వు కణజాలం, మీ కీళ్ళలో, చుట్టుపక్కల హానికరమైన మంటను కలిగించే ప్రోటీన్స్‌ని ఉత్పత్తి చేస్తుంది.

**కొన్ని కారణాలు..** దెబ్బలు తగలడం, ఆటలు ఆడడం, ప్రమాదంలో తగిలిన దెబ్బలు ఇవన్నీ కూడా ఆస్టియో ఆర్థరైటిస్ ప్రమాదాన్ని పెంచుతాయి. కొంతమందికి ఉద్యోగ రీత్యా సమస్య వస్తే.. మరికొంతమందికి కుటుంబంలో ఎవరికైనా ఉంటే సమస్య వస్తుంది. ఇది రోజులు గడిచే కొద్దీ తీవ్రమై కీళ్ళనొప్పులు, కీళ్ళు, మోకాళ్ళు దృఢంగా మారి రోజువారీ పనులని కష్టంగా చేస్తుంది.

ప్రపంచ వ్యాప్తంగా 60 ఏళ్ళు పైబడిన స్త్రీ, పురుషులిద్దరూ ఆస్టియో ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. ఇది సాధారణ సమస్య. ఎక్కువగా చేతులు, మోకాళ్ళపై ఎఫెక్ట్ చూపించే ఈ సమస్యని తగ్గించుకునేందుకు కొన్ని లక్షణాల గురించి తెలుసుకుని ట్రీట్‌మెంట్ తీసుకోవాలని మాయో క్లినిక్ చెబుతోంది.

**సమస్య ఉంటే..** ఆస్టియో ఆర్థరైటిస్, డీజెనరేటివ్ జాయింట్ డిసీజ్, వేర్ అండ్ టియర్ ఆర్థరైటిస్ అని కూడా అంటారు. ఇది ఎముకల చివర్లో కీలులోని మృదులాస్థి క్షీణించడం వల్ల వస్తుంది. రోజులు మారే కొద్ది సమస్య పెరుగుతుంది. మాయో క్లినిక్ ప్రకారం చేతులు, మోకాలు, వెన్నెముకలోని కీళ్ళు ఇబ్బంది పెడతాయి.

ఆస్టియో ఆర్థరైటిస్ ఉంటే ఉదయం స్టిఫ్‌గా మారతాయి జాయింట్స్. ఆస్టియో ఆర్థరైటిస్ కారణంగా నొప్పి, స్టిఫ్‌నెస్, వాపు, చేతుల్లో కీళ్ళ సున్నితత్వం ఉంటుంది. ఈ సమస్య ఉన్నప్పుడు చేతి నొప్పి ఎక్కువగా ఉండడం, కొన్ని సార్లు స్పర్శ లేకపోవడం ఉంటుంది. దీని వల్ల వేళ్ళు వంగిపోవడం జరుగుతుంది. ఆస్టియోఫైట్స్ అని కూడా పిలిచే ఈ సమస్య కీళ్ళలో ఈ పరిస్థితి అదనపు ఎముకలు పెరిగేలా చేస్తుంది.

**ఆస్టియో ఆర్థరైటిస్ లక్షణాలు..** ఈ సమస్య లక్షణాలు ఒక్కసారిగా కనిపించవు. రోజులు మారే కొద్దీ పెరుగుతాయి. కీళ్ళలో నొప్పి, దృఢత్వం, సున్నితత్వం, పట్టు కోల్పోవడం, మంటగా అనిపించడం, వాపు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..** కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి కొద్దిగా రిలీఫ్ పొందొచ్చు.

యాక్టివ్‌గా ఉండడం, సరైన బరువు, కొన్ని ట్రీట్‌మెంట్స్ తీసుకోవడం, వర్కౌట్స్..

అయితే వర్కౌట్స్‌లో కొన్ని హెల్ప్ చేస్తాయి.

**వర్కౌట్స్..** ఆస్టియో ఆర్థరైటిస్‌తో బాధపడే వారు హ్యాండ్ వర్కౌట్స్ చేయడం వల్ల నొప్పి తగ్గుతుంది. పిడికిలి బిగించడం వల్ల కీళ్ళ కదలికలు మెరుగ్గా ఉంటాయి. మీ వేళ్ళను స్ట్రెయిట్‌గా పెట్టి పిడికిలి బిగుస్తుండండి. మీ బొటనవేలు చేతి లోపల ఉండాలి. ఇది గట్టిగా చేయకుండా నెమ్మదిగా చేయండి. మళ్ళీ యథస్థానానికి రండి. దీంతో పాటు ఫింగర్ లిఫ్ట్ కూడా ట్రై చేయొచ్చు.ఎలా చేయాలంటే మీ అరచేతిని టేబుల్‌పై బోర్లా పట్టండి. నెమ్మదిగా పైకి లేపి వేళ్లని మడిచి తెరుస్తూ ఉండండి. మళ్ళీ యథాస్థానానికి రండి.

**ఎవరికి వస్తుందంటే..**

వృద్ధాప్యం, ఊబకాయం 50 ఏళ్ళు పైబడడం, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వారికి కుటుంబంలో ఆల్రెడీ ఈ సమస్య ఉన్నవారికి కీళ్ళ గాయాలు అయినవారికి ఈ సమస్య ఎక్కువగా వస్తుంది.

ఈ సమస్య వచ్చాక కాలక్రమేణా పెరుగుతుంది. గమనించకుండా వదిలేస్తే రోజువారీ పనులు కష్టంగా ఉంటాయి.

**ట్రీట్‌మెంట్..** సమస్య లక్షణాలు ఎక్కువగా ఉండి ఇబ్బంది పెడుతుంటే డాక్టర్‌ని సంప్రదించాలి. మిమ్మల్ని పరీక్షించిన డాక్టర్స్ సమస్య ఎంతలా ఉందో చూసి నొప్పుల ప్రభావాన్ని బట్టి మీకు మంచి ట్రీట్‌మెంట్‌ని సజెస్ట్‌చేస్తారు. దీంతో పాటు హెల్దీ లైఫ్‌స్టైల్ చాలా ముఖ్యమని గుర్తుపెట్టుకోండి.

## రక్తంలో చక్కెర స్థాయిలను పెంచకుండా, డయాబెటిస్ రాకుండా నియంత్రించగలిగే మార్గాలు




ఇప్పుడు మన రోజువారీ జీవితంలో మధుమేహం అనే పదం సర్వసాధారణంగా మారింది. ఎందుకంటే మధుమేహం ఇప్పుడు సైలెంట్ కిల్లర్‌గా తయారైంది. ప్రతి ఐదుమందిలో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తునిగా చూస్తారు. ఇది గణాంకాల ద్వారా ధృవీకరించబడింది. మధుమేహం అనేది జీవక్రియకు సంబంధించిన వ్యాధి అని మనకు ఇప్పటికే తెలుసు. దీనికి కారణం శరీరం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు లేదా ఇన్సులిన్‌ను తిరస్కరిస్తుంది. ఫలితంగా, రక్తంలో చక్కెర స్థాయి అసాధారణ స్థాయిలో పెరుగుతుంది.రక్తంలో చక్కెర స్థాయి చాలా పెరిగినప్పుడు, అలసట, తరచుగా మూత్రవిసర్జన, రోగనిరోధక శక్తి తగ్గడం మరియు గాయం మానడం ఆలస్యం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

మధుమేహం గురించిన అత్యంత దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, ఒకసారి నిర్ధారణ అయిన తర్వాత, వ్యాధి పూర్తిగా నయం కాదు. అయినప్పటికీ, దాని లక్షణాలను తగ్గించవచ్చు మరియు నియంత్రించవచ్చు. కానీ కొన్ని నిరూపితమైన మార్గాలు ఉన్నాయి, వీటిని క్రమం తప్పకుండా అనుసరిస్తే, మీ జీవితంలో మీకు మధుమేహం రాకపోవచ్చు. మీకు మధుమేహం యొక్క కుటుంబ చరిత్ర ఉంటే తప్ప. మరి మధుమేహం మీ ధరి చేరకూడదనుకుంటే మీ నిత్యజీవితంలో తప్పనిసరిగా పాటించాల్సినవి కొన్ని ఉన్నాయి.

1. **ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం** : శరీర బరువును ఆరోగ్యకరమైన స్థాయిలో ఉంచుకోవడం ద్వారా మధుమేహం మాత్రమే కాకుండా ఇతర రకాల వ్యాధుల నుండి కూడా విముక్తి పొందవచ్చు. ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదాన్ని 70 శాతం తగ్గించుకోవచ్చు.

2. **ఫైబర్ ఫుడ్స్ తినండి** : ప్రతిరోజూ కనీసం ఒక గిన్నె సలాడ్ తినండి. ఇందులో క్యారెట్, దోసకాయ, పాలకూర, టొమాటో, ఉల్లిపాయలు, వెల్లుల్లి మొదలైన వాటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ సలాడ్‌ని ప్రతిరోజూ భోజనం లేదా రాత్రి భోజనానికి ముందు తినండి. మీరు సలాడ్‌కు ఒక టీస్పూన్ వెనిగర్ కూడా జోడించవచ్చు. వెనిగర్ రక్తంలో తక్కువ చక్కెరను గ్రహించడంలో సహాయపడుతుంది. మరియు రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటే, మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.

3. **నడకను పెంచండి** : మధుమేహాన్ని నివారించడంలో సహాయపడే ఉత్తమ వ్యాయామాలలో నడక ఒకటి. ప్రతిరోజూ కనీసం 40 నిమిషాలు నడవడం వల్ల మీ జీవక్రియ రేటు మీ ఇన్సులిన్ స్థాయిలను సమతుల్యంగా ఉంచడానికి సరిపోయే స్థాయిలో ఉంచుతుంది. ఫలితంగా మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.

4. **ధాన్యం ఆధారిత ఆహారం తీసుకోండి** : వోట్మీల్, బార్లీ, బ్రౌన్ రైస్, మొక్కజొన్న, మిల్లెట్ మొదలైన తృణధాన్యాలతో అల్పాహారం తినండి. హోల్ గ్రెయిన్ ఫుడ్స్‌లో ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫలితంగా మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా, తృణధాన్యాల ఆహారం మలబద్ధకం, అధిక రక్తపోటు మొదలైన వ్యాధుల నుండి కూడా కాపాడుతుంది.

5. **కాఫీ తాగండి** : రోజుకు కనీసం రెండు కప్పుల కాఫీ తాగడం వల్ల టైప్ 2 డయాబెటిస్ రిస్క్ 29% తగ్గుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే చక్కెర లేకుండా కాఫీ తాగాలి. కాఫీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇలా చేస్తాయి.

6. **ఫాస్ట్ ఫుడ్ మానుకోండి** : ప్రస్తుతం అనేక రకాల ఫాస్ట్ ఫుడ్స్ అందుబాటులో ఉన్నాయి. అత్యాశను నిర్వహించడం అసాధ్యం కావచ్చు అని చూస్తున్నారు. కానీ ఫ్రైస్, పిజ్జా, బర్గర్స్ వంటి ఫాస్ట్ మరియు ప్రాసెస్డ్ ఫుడ్స్ తినడం వల్ల ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్, జీర్ణ సమస్యలు మరియు గుండె జబ్బులు వస్తాయి. ఈ ఆహారాలు శరీరంలోని ఇన్సులిన్ స్థాయిలను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. ఇది మధుమేహానికి దారి తీస్తుంది.

7. **దాల్చిన చెక్క తినండి** : దాల్చిన చెక్క నూనె లేదా పొడిని రెగ్యులర్ డైట్ రూపంలో తీసుకుంటే డయాబెటిస్ రిస్క్ 48% తగ్గుతుంది! అనారోగ్యకరమైన కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించే సహజ సామర్థ్యం దాల్చినచెక్కకు ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. మరియు ఈ రెండు మూలకాలను సహజంగా తగ్గించగలిగితే, రక్తంలో చక్కెర స్థాయి కూడా నియంత్రణలోకి వస్తుంది. మరియు మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.

8. **ఒత్తిడి లేకుండా ఉండటానికి ప్రయత్నించండి** : తలనొప్పి నుండి క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల వరకు కూడా అధిక ఒత్తిడికి కారణం కావచ్చు. కాబట్టి మీరు తరచుగా చాలా ఒత్తిడికి లోనవుతున్న వారైతే, వివిధ సడలింపు పద్ధతులు మరియు యోగా వ్యాయామాలు చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించు కోండి. ఇది మీ శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిని కూడా నియం త్రిస్తుంది మరియు మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

9. **దూమపానం వదిలేయండి**: ఒత్తిడి వలె, ధూమపానం అనేక తీవ్రమైన వ్యాధులకు మరొక కారణం. ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పాటు మధుమేహం వంటి వ్యాధులకు ధూమపానం ఒకటి. కాబట్టి మీకు మధుమేహం రాకూడదనుకుంటే ఈరోజే ధూమపానం మానేయండి.

10. **నీళ్లు బాగా తాగండి.** ఇతర పానీయాలకు బదులుగా రోజులో మీరు తగినంత నీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర మరియు ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడవచ్చు, తద్వారా మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎక్కువ సమయం నీటితో అతుక్కోవడం వల్ల చక్కెర, ప్రిజర్వేటివ్‌లు మరియు ఇతర అనవసరమైన పదార్థాలు ఎక్కువగా ఉండే పానీయాలను నివారించడంలో మీకు సహాయపడుతుంది.

## ప్రతి 15 రోజులకోసారి ఎందుకు ఫేషియల్ చేయించుకోవాలి



ప్రతి కొన్ని రోజులకొకసారి చర్మం లోతుగా శుభ్రపరచబడాలనడంలో సందేహం లేదు. దీనితో పాటు పోషకాహారం కూడా చాలా ముఖ్యం. ఫేషియల్ ఈ రెండు అవసరాలను చాలా చక్కగా తీరుస్తుంది. ఈ కారణంగానే మీరు ఏ స్కిన్ స్పెషలిస్ట్ వద్దకు వెళ్లినా ఫేషియల్ చేయించుకోమని ఖచ్చితంగా అడుగుతారు. సాధారణంగా మహిళలు నెలకు ఒకసారి లేదా రెండు నెలలకు ఒకసారి చేస్తారు. అయితే నెలకు రెండుసార్లు అంటే 15 రోజులకు ఒకసారి ఫేషియల్ చేసుకుంటే చర్మానికి మేలు జరుగుతుందని మీకు తెలుసా

**15 రోజులకొకసారి ఫేషియల్ ఎందుకు చేసుకోవాలి?**

15 రోజులకు ఒకసారి ఫేషియల్ చేయించుకోవడం వల్ల చర్మం శుభ్రపడుతుంది. ఇది దుమ్ము, ధూళి, జిడ్డు నుండి చర్మ రంధ్రాలను శుభ్రపరుస్తుంది మరియు చర్మంలో మృత కణాలను తొలగిస్తుంది. అలాగే చర్మాన్ని అందవిహీనంగా మార్చే బ్లాక్ హెడ్స్ నుండి వైట్ హెడ్స్, మొటిమలతో ఏర్పడిన మచ్చలను తొలగిస్తుంది. ఇలా చర్మానికి హాని కలిగించే వ్యర్థాలను నెలకు రెండుసార్లు తొలగిస్తే, చర్మం మరింత ఆరోగ్యంగా మరియు మెరుస్తూ ఉంటుంది.

**ఫేషియల్ గురించి నిపుణులు ఏమంటున్నారు?** డెర్మటాలజిస్ట్ రష్మీ శెట్టి మాట్లాడుతూ.. నెలకు ఎన్నిసార్లు ఫేషియల్ చేయించుకోవాలనే విషయంలో ఎలాంటి రూల్ లేదు. మీకు పొడి చర్మం ఉన్నట్లయితే, నెలకు రెండుసార్లు ఫేషియల్ చేయించుకోవడం వల్ల మీ చర్మాన్ని తేమగా మరియు మీ ముఖం అందంగా, కాంతివంతంగా ఉంచుతుందని ఆమె చెబుతున్నారు. పొడి చర్మం ఉన్న వ్యక్తులు మూసుకుపోయిన చర్మ రంధ్రాలు లేదా వైట్ హెడ్స్ మరియు బ్లాక్ హెడ్స్ కలిగి ఉంటారు. అందుకోసం 15 రోజులకు ఒకసారి చర్మాన్ని శుభ్రం చేసుకోవచ్చని వైద్యులు తెలిపారు. అయితే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు ఫేషియల్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి, అలాంటి చర్మం త్వరగా చికాకు పడుతుంది, దీని వల్ల సమస్యలు తలెత్తుతాయని డాక్టర్ రష్మీ సూచిస్తున్నారు.

**ఫేషియల్ ఎలా పనిచేస్తుంది** ఫేషియల్ అనేది స్కిన్ కేర్ ట్రీట్‌మెంట్, ఇది ఒక గంట నుండి గంటన్నరలోపు ప్రయోజనాలను పెంచడానికి ఉత్పత్తులు మరియు పద్ధతుల కలయికను ఉపయోగించాలి. ఇందులో ఎక్స్‌ఫోలియేషన్ ద్వారా డెడ్ స్కిన్ మరియు మలినాలను తొలగిస్తారు. దీనితో పాటు, సాఫ్ట్ గా ఉండే ఫేస్ ప్యాక్ లు మరియు క్రీములు చర్మానికి ఓదార్పు మరియు హైడ్రేషన్ ఇవ్వబడుతుంది. అలాగే, చేతితో సున్నితంగా మసాజ్ చేయడం వల్ల వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి మరియు ముఖం యొక్క ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**ఫేషియల్ ఎలా చేసుకోవాలి?**

స్టెప్ 1: ముఖం క్లెన్సర్‌తో శుభ్రం చేయబడుతుంది.

స్టెప్ 2: చర్మం స్క్రబ్ ఉపయోగించి ఎక్స్‌ఫోలియేట్ చేయబడుతుంది.

స్టెప్ 3: చర్మంలో వ్యర్థాలను తొలగించడానికి ఒక ఫేస్ మాస్క్ ఉపయోగపడుతుంది. ఇది సుమారు 10 నుండి 15 నిమిషాలు ఉంచబడుతుంది.

స్టెప్ 4: ఫేషియల్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన క్రీమ్‌లతో మసాజ్ చేస్తారు. ఈ సమయంలో, మసాజ్ పద్ధతులను ఉపయోగించి చర్మాన్ని సడలించడం మరియు ముఖాన్ని ఆకృతి చేయడంపై దృష్టి కేంద్రీకరించబడుతుంది. ఇది సుమారు 20 నిమిషాల నుండి అరగంట వరకు జరుగుతుంది.

స్టెప్ 5: ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత, ఫేస్ ప్యాక్ అప్లై చేయాలి. ఇది దాదాపు 15 నుండి 20 నిమిషాల వరకు ఉంటుంది.

స్టెప్ 6: ముఖాన్ని మళ్లీ శుభ్రం చేసుకున్న తర్వాత, ఫేస్ క్రీమ్ మరియు సన్‌స్క్రీన్ అప్లై చేయాలి.

**ఇంట్లో ఫేషియల్ ఎలా చేయాలి :**

స్టెప్ 1: సున్నితమైన ఫేస్ వాష్‌తో మీ ముఖాన్ని శుభ్రం చేసుకోండి.

స్టెప్ 2: ఇంట్లో తయారు చేసిన లేదా మార్కెట్‌లో కొనుగోలు చేసిన స్క్రబ్‌తో మీ ముఖాన్ని కనీసం 5 నిమిషాల పాటు స్క్రబ్ చేయండి.

స్టెప్ 3: ముఖం మీద ఆవిరిని తీసుకోండి, దీని తర్వాత ఏవైనా ఉత్పత్తులు వర్తించబడతాయి, అవి బాగా గ్రహించబడతాయి.

స్టెప్ 4: రిచ్ మాయిశ్చరైజర్‌తో మీ ముఖాన్ని 10 నిమిషాల పాటు మసాజ్ చేయండి. ఈ సమయంలో, స్ట్రోక్‌లను ఎలా ఉంచుకోవాలో మీరు ఇంటర్నెట్‌లో వీడియోల సహాయం తీసుకోవచ్చు.

స్టెప్ 5: ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత, ఇంట్లో తయారుచేసిన లేదా మార్కెట్ నుండి తెచ్చిన ఫేస్ ప్యాక్‌ను అప్లై చేయండి. 15 నిమిషాలు అలాగే ఉంచండి.

స్టెప్ 6: గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసి, ఆపై క్రీమ్ రాయండి.

మీకు అవసరం అనుకుంటే: మీకు కావాలంటే, మీరు బాదం నూనె లేదా చర్మానికి సరిపోయే ఏదైనా ముఖ్యమైన నూనెను కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

# ప్రాణం తీసిన ఈత సరదా



**ఎలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నదిలో స్నానం చేయాలనే సరదా ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది. గ్రామీణ ఎస్సై సింహాచలం కథనం ప్రకారం.. తెరువుపల్లి సమీపంలో మైనర్ శారదా నదిలోకి రాంబిల్లి మండలం దిమిలి గ్రామానికి చెందిన యర్రంశెట్టి శ్రీను (22), గాజువాకకు చెందిన బంగారి జగన్ (18) స్నానానికి దిగారు. ప్రమాదశాత్తు గోతిలో పడి లోతు ఎక్కువగా ఉండటంతో శ్రీను మునిగిపోయాడు. శ్రీనును రక్షించడానికి జగన్ ప్రయత్నించాడు. ఈ సమయంలో అతను గోతిలో జారిపడిపోయాడు. పరిసర ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడికి చేరుకుని వీరిని రక్షించే ప్రయత్నం చేశారు. అప్పటికే శ్రీను మృతి చెందగా.. జగన్‌ను దిమిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ మృతి చెందాడు.

గాజువాకకు చెందిన జగన్ వారం రోజుల కిందట దిమిలిలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. ఇతను ఇంటర్ పూర్తి చేసి ఎంసెట్ పరీక్ష రాశాడు. శ్రీను ఐటీఐ పూర్తి చేసి అప్రంటీస్ చేస్తున్నాడు. వీరిద్దరు మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# భోగాపురం పై రామ్మోహన్ నాయుడు ప్రత్యేక దృష్టి

**విజయనగరం:** భోగాపురం విమానాశ్రయం పనులు ఇక విమానం కన్నా వేగంగా పరుగులు తీయనున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత విమానాశ్రయానికి అవసరమైన 2700 ఎకరాల సేకరణకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఉత్తరాంధ్ర ప్రగతికి మణిహారంగా ఉండేలా ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. 2019 ఫిబ్రవరి 14న శంకుస్థాపన చేశారు.

**మౌలిక వసతులు కరవు**

ఏడాది క్రితం విమానాశ్రయం నిర్మాణానికి శంకుస్థాపన జరిగినా మౌలిక వసతులు లేక, పూర్తిగా భూములు అప్పగించక సుమారు ఆరు నెలల పనుల్లో ఎలాంటి కదలిక కనిపించలేదు. ప్రస్తుతం 3.8 కి.మీ. పొడవు గల రన్‌వే పనులు 10 శాతం అయ్యాయి. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రామ్మోహన్‌నాయుడు విమానాశ్రయ పనులపై దిల్లీలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఆ తర్వాత క్షేత్రస్థాయిలో పరిశీలించి జీఎంఆర్ సంస్థకు అన్ని విధాలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరంగా సహకరించాలని నిర్ణయించారు.

**ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్**

గత ఎన్నికల్లో అధికారం చేపట్టిన వైకాపా నాలుగేళ్ల పాటు అటువైపు చూడలేదు. ఎన్నికలు ఏడాది ఉండగా గతేడాది మే 3న అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారు. ఇది పూర్తయితే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు, వేలాది మందికి ఉపాధి దొరుకుతుందన్న ఈ ప్రాంత ప్రజల ఆశలపై నీళ్లు



చల్లారు.

**చంద్రబాబు ప్రత్యేక దృష్టి**

శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో అందరిలో కొత్త ఆశలు చిగురించాయి. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉండటం, విజన్ గల చంద్రబాబు దృష్టి పెట్టడంతో వేగంగా పూర్తి కానుంది. తెదేపా హయాంలో 2,700 ఎకరాల్లో విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించగా, వైకాపా ప్రభుత్వం అందులో 500 ఎకరాలను పక్కన పెట్టింది.

**సాగుతున్న విమానాశ్రయ పనులు**
**ఇకపై ముమ్మరం**

సుమారు రూ.5 వేల కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ అభివృద్ధి పనులు చేపట్టింది. ప్రభుత్వం కేటాయించిన 2200 ఎకరాల్లోనే రన్‌వేతో పాటు, టెర్మినల్, సిగ్నలింగ్ పాయింట్, కార్గో విభాగాల భవనాల పనులు ప్రారంభించింది. ఈ పనులు ప్రస్తుతం సాగుతున్నాయి. 2025 డిసెంబరు నాటికి దీన్ని పూర్తి చేయాలని జీఎంఆర్ సంస్థ సంకల్పించింది. దీనికి ఎదురైన అడ్డంకులు తొలగించి, మౌలిక వసతుల పరంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే గడువుకు రెండు, మూడు నెలల ముందే పూర్తవుతుందని జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.

ఏటా 60 లక్షల మంది విమానయానం చేసే సామర్థ్యంతో తొలిదశ పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు కొనసాగిస్తున్నారు.ప్రభుత్వాల చొరవతో మరిన్ని సౌకర్యాలు సమకూరనున్నాయి.

**టెర్మినల్ నిర్మాణం**
**ముందుకెళ్లని ట్రంపెట్**

విశాఖ - శ్రీకాకుళం మార్గంలో జాతీయ రహదారిపై ట్రంపెట్ ఆకారంలో పై వంతెన నిర్మాణానికి తెదేపా హయాంలోనే స్థల సేకరణ చేపట్టారు. ఈ పనులు ఇప్పటికీ ముందుకెళ్లలేదు. ఇది పూర్తయితే గానీ టెర్మినల్‌కు వెళ్లే మార్గం ఉండదు. ఇప్పుడు పనులు వేగవంతమయ్యేలా దృష్టి సారించనున్నారు. విమానాశ్రయానికి సంబంధించి ప్రత్యేక విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణంలో పురోగతి లేదు. దీని కోసం ముక్కాం గ్రామ సమీపంలో సుమారు ఆరు ఎకరాల స్థలం కేటాయించారు. దీనిపై త్వరలో సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించనున్నారు. విమానాశ్రయంలో వివిధ హోదాల్లో పనిచేసే ఉద్యోగులకు, సిబ్బందికి ప్రత్యేకంగా నివాస గృహ సముదాయాల నిర్మాణానికి తూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో 25 ఎకరాల భూమి కేటాయించారు. ఇందులో సుమారు 20 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. వీటి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్ట్ నుంచి విమానాశ్రయానికి నీటి సరఫరా పనులకు రూ.198 కోట్లతో శంకుస్థాపన జరిగి ఏడాది గడిచినా ఏ మాత్రం కదలిక లేదు.

# ఆరేళ్ల బాలికపై అత్యాచారం

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గాఢనిద్రలో ఉన్న ఆరేళ్ల బాలికను తల్లిదండ్రుల కన్నుగప్పి ఎత్తుకెళ్లిన దుండగులు ఆమెపై పైశాచికంగా అత్యాచారానికి పాల్పడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో సోమవారం అర్ధరాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాడేరులో రెండు రోజులుగా మోదకొండమ్మ జాతర జరుగుతోంది. కొంతమంది పట్టణంలోని జూనియర్ కళాశాల సమీపంలోని చర్చి పరిసరాల్లో గలాటా చేయడం మొదలుపెట్టారు. దీంతో ఆ ప్రాంతంలోని ఓ నివాసితుడు ఇంటి ముందు అల్లరి చేయడం తగదని, వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని కేకలేశారు. కాసేపటికి దుండగులు ఈ ఇంట్లో ప్రవేశించి గాఢనిద్రలో ఉన్న ఆరేళ్ల బాలికను ఎత్తుకెళ్లి అత్యాచారం చేశారు. సీబీఎం చర్చి పరిసరాల్లో పెద్ద కేకలు వినిపించడంతో ఇంట్లో ఉన్న బాలిక నానమ్మ బయటకు వచ్చి సంఘటనా స్థలానికి చేరుకుంది. దీంతో దుండగులు బాలికను తుప్పల్లో వదిలి పరారయ్యారు. బాలిక కన్నీరుపెడుతూ నానమ్మకు జరిగిన సంఘటన చెప్పింది. వెంటనే బాలికను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. స్థానిక వైద్యులు పరీక్షించి రక్తస్రావం అధికంగా అవుతోందని గుర్తించి మెరుగైన వైద్యసేవల నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం బాలిక కేజీహెచ్‌లో వైద్యం పొందుతోందని తల్లిదండ్రులు తెలిపారు. ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బాలిక తల్లిదండ్రులు, బంధువులు పాడేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# వీసీ ప్రసాదరెడ్డి పై చర్యలు తప్పవు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైకాపా ప్రభుత్వ అండతో అయిదేళ్లపాటు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వర్సిటీకి వీసీననే సంగతి మరచిపోయి వైకాపాకు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా పనిచేశారనే ఆరోపణలున్నాయి. ఏపీ విశ్వవిద్యాలయాల చట్టం, యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా అనేక నియామకాలు చేపట్టారనే విమర్శలున్నాయి. రాష్ట్రంలో వైకాపా ఘోర పరాజయం పాలై.. కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో వీసీపై విచారణ జరిపితే అనేక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని విద్యావేత్తలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ఆయనపై చర్యలు తప్పవని వర్సిటీలో చర్చ జరుగుతోంది.

విచారణకు వచ్చే అవకాశం: ప్రసాదరెడ్డిపై లోకాయుక్త లేదా హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ గతేడాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అలుమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఆయా ఫిర్యాదులతో కూడిన నివేదికను గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు కూడా పంపారు. కానీ వైకాపా



పెద్దలు ఆ వ్యాజ్యాన్ని విచారణకు రాకుండా అడ్డుకున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వం మారిన నేపథ్యంలో విచారణకు రావొచ్చని సంఘ ప్రతినిధులు భావిస్తున్నారు. ఆ ఫిర్యాదులో పొందుపరచిన పలు అంశాలపై ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విచారణ జరపాలని విద్యావేత్తలు డిమాండ్ చేస్తున్నారు. .

ప్రైవేటు కళాశాలలో పనిచేసిన ప్రసాదరెడ్డి శిష్యుడికి అర్హత లేకున్నా అంబేద్కర్ అధ్యయన కేంద్రం ఛైర్ ప్రొఫెసర్‌గా తాత్కాలిక నియామకం పేరుతో వర్సిటీలోకి తీసుకొచ్చారు. వర్సిటీలో కనీసం రెండేళ్ల ప్రొబేషన్ పూర్తికాకుండానే సీనియర్ ఆచార్యులను పక్కనపెట్టి గతేడాది సెప్టెంబరులో రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. గతంలో రిజిస్ట్రార్‌గా పనిచేసిన ఆచార్య వి.కృష్ణమోహన్ 2020 ఆగస్టు 31న విశ్వవిద్యాలయ సేవల నుంచి విరమణ పొందారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి పలుమార్లు లేఖలు రాసి ఆయన పదవీ కాలాన్ని మూడు సార్లు పొడిగించారు. మూడోసారి పొడిగించిన పదవీ కాలం గత సెప్టెంబరులో ముగియగా అక్టోబరులో ఓఎస్డీగా నియమించారు.

**ఎలాంటి ప్రకటన లేకుండా:** విద్యా సంస్థలు, పరిశ్రమలకు అనుబంధం ఏర్పరిచేందుకు అడ్జంక్ట్ ప్రొఫెసర్లు (అనుబంధ ఆచార్యులు)ను నియమించాలని యూజీసీ 2000లో సూచించింది. దీనిని ఆసరాగా తీసుకుని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు చెందిన 45 మందిని ఏయూలో అనుబంధ ఆచార్యులుగా నియమించారు. ఇందుకు పత్రికా ప్రకటన, సర్క్యులర్ ఇవ్వక పోగా దరఖాస్తులు కూడా ఆహ్వానించలేదని సమాచారం. ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా ఒప్పంద ప్రాతిపదికన 15 మంది సహాయ ఆచార్యులను నియమించారు. నిపుణులైన విశ్రాంత ఆచార్యులను వర్సిటీలో వివిధ విభాగాల్లో గౌరవ ఆచార్యులు (హానరరీ ప్రొఫెసర్లు)గా నియమించాలని 2018లో కార్యనిర్వాహక మండలి తీర్మానించింది. కానీ ప్రసాదరెడ్డి ఆయనకు నచ్చిన 60 మందికిపైగా ఆచార్యులను గౌరవ ఆచార్యులుగా నియమించారనేది ప్రధాన ఆరోపణ. మరో వైపు 2021 నుంచి పలువురు ప్రిన్సిపాళ్లు పదవీ విరమణ చేయగా... కొందరు ఇప్పటికీ ఆ హోదాలో కొనసాగుతుండటం గమనార్హం.

**కోర్టు ఆదేశించినా:** ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల అధ్యాపకులను విశ్వవిద్యాలయాలకు కేటాయించడంపై హైకోర్టు స్టే విధించింది. ప్రసాదరెడ్డి, అప్పటి రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ 113 మంది డిగ్రీ కళాశాలల అధ్యాపకులను వివిధ విభాగాల్లో నియమించారు. దీనిపై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు కాగా.. వారిని వెనక్కు పంపాలని కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశించారు. ప్రభుత్వం సైతం పాత ఉత్తర్వులు వెనక్కి తీసుకుంది. 73 కళాశాలల అధ్యాపకులు వెనక్కి వెళ్లగా 40 కళాశాలలకు చెందిన లెక్చరర్లు ఇప్పటికీ వర్సిటీలో కొనసాగుతున్నారు. వారికి జీతాలు చెల్లించలేమని విద్యాశాఖ తేల్చిచెప్పగా వర్సిటీ నిధుల నుంచి నెలకు రూ.కోటికిపైగా చెల్లిస్తున్నారు. ప్రొఫెసర్ల నియామకానికి ప్రకటన రాగానే వారిని ఆచార్యులుగా తీసుకుంటామని, వెనక్కి వెళ్లవద్దని ప్రసాదరెడ్డి హామీ ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది.

# శుభకార్యానికి వెళ్లొస్తూ అనంతలోకాలకు



**కపిలేశ్వరపురం:** ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని నూజివీడు గ్రామీణ ఎస్సై ఆర్. మల్లికార్జునరెడ్డి తెలిపారు. జంగంగూడెం నుంచి హనుమాన్ జంక్షన్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని మీర్జాపురం వద్ద నూజివీడు వైపు వస్తున్న కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురానికి చెందిన కొండేటి ఆదిశేషు(63), మైనం అశోక్ (34) సంఘటన స్థలంలోనే మృతి చెందారు. జంగంగూడెంలో జరిగిన అన్నప్రాసన కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతదేహాలను నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రికి శవ పరీక్ష కోసం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కపిలేశ్వరపురంలో విషాదం: శుభకార్యానికి వెళ్లొస్తామంటూ వెళ్లిన తమ గ్రామస్థులిద్దరూ తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన సంఘటన తెలిసి కపిలేశ్వరపురంలో విషాద ఛాయలు అలముకున్నాయి. స్థానికుల సమాచారం మేరకు కొండేటి ఆదిశేషు, మైనం అశోక్ సాయంత్రానికల్లా వచ్చేస్తామని చెప్పి కపిలేశ్వరపురం నుంచి ద్విచక్ర వాహనంపై ఏలూరు జిల్లా నూజివీడు మండలం మీర్జాపురం వెళ్లారు. వారు తిరిగి వస్తుంటారని కుటుంబ సభ్యులు అనుకుంటున్న సమయంలో వారు ప్రమాదం బారిన పడి ఇద్దరూ మరణించారనే వార్త రెండు కుటుంబాలతోపాటు గ్రామస్థులకు పిడుగుపాటైంది.

కొండేటి ఆదిశేషు వ్యవసాయం చేసుకొంటూ పెద్దమేస్త్రీగా రైతులతో స్నేహంగా ఉండేవారు. అతనికి ముగ్గురు కుమా రులు, ఒక కుమార్తె. కుమారుల్లో ఒకరు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. మరో ఇద్దరు వ్యవసాయ పనులు చేస్తుంటారు. కుమార్తె బూలా నాగమణి ప్రస్తుతం కపిలేశ్వ రపురం సర్పంచిగా ఉన్నారని తెలిపారు. కొండేటి స్థానిక సహకార సంఘం త్రిసభ్య కమిటీలో సభ్యుడిగా పనిచేశారు.

మైనం అశోక్ వ్యసాయం చేస్తూ కుటుంబ పెద్దగా ఉన్నారు. నెమ్మదస్తుడు, పరోపకారిగా స్థానికులు చెబుతున్నారు. అతనికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. అశోక్ గేదె కొనేందుకు వెళ్తున్నట్లు చెప్పాడని అతని స్నేహితులు తెలిపారు. కుమారుడి మరణ వార్త తెలుసుకొని తండ్రి నాంచారయ్య పడే ఆవేదన తమను కలచివేసిందని.. భార్య, ముగ్గురు పిల్లలతో అన్యోన్యంగా ఉండే వారి కుటుంబంలో ఈ విషాదం తమను ఎంతో బాధిస్తోందని అశోక్ సన్నిహితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రెండు ఆలయాల్లో 25 కిలోల వెండి ఆభరణాల చోరీ

మోపిదేవి:మోపిదేవి మండలం టేకుపల్లి, పామర్రు మండలం నిమ్మకూరులోని ఆలయాల్లో సోమవారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. రెండు ఘటనల్లోనూ గుర్తు తెలియని వ్యక్తులు దాదాపు 25 కిలోల వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. టేకుపల్లి బాలపార్వతీ సమేత రామేశ్వరాలయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ముఖానికి ముసుగులు వేసుకొని ఆలయం వెనుక ద్వారం గుండా వచ్చి ప్రధాన ద్వారం తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. విఘ్నేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, వీరభద్రస్వామివార్లకు ఉన్న మూడు వెండి కవచాలను దొంగిలించారు. సుమారు 16 కిలోల బరువు ఉండే వాటి విలువ రూ.13 లక్షల వరకు ఉంటుందని అర్చకుడు లంక రమాసూర్యవరప్రసాద్ తెలిపారు. ఉదయం అభిషేకం చేద్దామని వచ్చిన వరప్రసాద్ తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గమనించి ఆలయ కార్యదర్శి నీలలోహిత శాస్త్రికి సమాచారం అందించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాలుగు రోజుల క్రితమే వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా వెండి కవచాలను అలంకరించారు. చోరీ జరిగిన తీరును పోలీసులు పరిశీలించారు. వేలిముద్రల సేకరణ బృందం ఆధారాలు సేకరించారు. ఈ దేవాలయం ప్రస్తుతం కంచికామకోటి పీఠ(కంచి) ట్రస్ట్ దత్తత తీసుకున్న అనంతరం వివిధ నూతన కార్యక్రమాలకు శ్రీకారం పలికారు. రమాసూర్యవరప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**నిమ్మకూరు ఆంజనేయస్వామి ఆలయంలో..**

**నిమ్మకూరు (పామర్రు గ్రామీణం):** నిమ్మకూరు ఆంజనేయస్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు వెండి వస్తువులు చోరీ చేసిన సంఘటనపై కేసు నమోదు చేశామని పామర్రు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం తెలిపారు. వివరాల్లోకి వెళ్తే స్వామివారి వెండి తోరణం, వెండి కవచం, ఒక కిరీటం చోరీకి గురయ్యాయన్నారు. వాటి బరువు సుమారు ఏడు నుంచి 10 కిలోలు ఉంటుందని, సోమవారం అర్ధరాత్రి చోరీ చేసి ఉంటారని భావిస్తున్నామన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# యువత క్రీడల్లో ఉత్సాహంగా చూపించాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఎన్టీపీసీ సింహాద్రి ఐ ఆర్ ఎస్ ఎం వాలీబాల్ మరియు త్రో బాల్ టోర్నమెంట్ లను ప్రారంభించింది. క్రీడలను ప్రోత్సహించడంలో మరియు జట్టు స్ఫూర్తిని పెంపొందించడంలో యువత క్రీడల్లో ఉత్సాహం చూపించాలని సంస్థ హెడ్ ఎస్ కె సిన్హా అన్నారు. ఎన్టిపిసి యొక్క అచంచలమైన నిబద్ధతకు అనుగుణంగా, వాలీబాల్ మరియు త్రో బాల్ టోర్నమెంట్‌ను జూన్ 10న దీపాంజలినగర్‌లోని స్పోర్ట్స్ గ్రౌండ్, వాలీబాల్ కోర్ట్‌లో సగర్వంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ టి పి స ప్రాజెక్ట్ హెడ్‌ఎస్.కె. సిన్హా, టోర్నమెంట్‌ను ప్రారంభించి, హాజరైన వారందరి చే ప్రతిజ్ఞ చేయించారు. ఎన్టిపిసి సంస్కృతిలో క్రీడలు అంతర్భాగంగా గుర్తించబడ్డాయి, కంపెనీ తన పవర్ స్టేషన్‌ల చుట్టూ ఉన్న స్థానిక కమ్యూనిటీలలోని దాని ఉద్యోగులు మరియు యువతలో క్రీడలు మరియు ఆటలను చురుకుగా ప్రోత్సహిస్తుంది.

జూన్ 10 నుండి జూన్ 12 వరకు జరుగుతోన్న ఈ టోర్నమెంట్‌లో రామగుండం & తెలంగాణ, కుడ్గి, సదరన్ రీజియన్ హెచ్‌క్యూ మరియు సింహాద్రి అనే నాలుగు ఎన్ టి పి స స్టేషన్‌లు ఉత్సాహంగా పాల్గొన్నాయి.ఈ జట్లు ప్రారంభ వేడుక కోసం సమావేశమయ్యాయి, ఇది అద్భుతమైన మరియు పోటీ మ్యాచ్‌ల ప్రారంభానికి గుర్తుగా ఉంది.

ప్రారంభోత్సవం సందర్భంగా, శ్రీ సిన్హా ట్రోఫీలను ఆవిష్కరించి, స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేసి, టోర్నమెంట్‌కు సానుకూల ధోరణిని నెలకొల్పారు.

# ఘనంగా అవంతి 57వ జన్మదిన వేడుకలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి వైసిపి పార్టీ కార్యాలయంలో నిరంతర ప్రజా సేవకుడైన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు 57వ జన్మదిన వేడుకలు వైసిపి పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

వేడుకల్లో భాగంగా వైసిపి శ్రేణులు కేకు కటింగ్ చేసి తమ ప్రియతమ నేత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం అవంతి జన్మదినం సందర్భంగా విశాఖ జిల్లా మైనారిటీ అదుృక్షులు ముస్తఫా ఆర్థిక సౌజన్యంతో ఎస్ఎఫ్ఎస్ అనాధ బాలలకు నిత్య అవసర సరుకులు బహుమతులు నాయకులు చేతులు మీదుగా అందివ్వడం జరిగింది.

రాజకీయంలో నైనా - క్రీడల్లో అయినా - వ్యాపారంలో అయినా - ఏ రంగంలో అయినా గెలుపు ఓటములు సహజం ఓటమి రాబోయే గెలుపుకి నాంది పడిలేచిన కెరటం లాంటి అవంతి జీవితం గెలుపైనా ఓటమైనా నాయకులు కార్యకర్తలు మేమంతా అవంతి తోనే మా రాజకీయ పయనం ఆయనతోనే ఉంటాం అని ఆయనే మా నాయకుడు అని నాయకులు కార్యకర్తలు ముక్త కంఠంతో పలకడం చేసారు.

అనంతరం జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించారు.

# మానసిక ఉల్లాసం కలిగించే వనాలతో భవిత విద్యా కేంద్రాలకు కొత్త వెలుగు

## విజయ భాస్కర్, రీజినల్ జాయింట్ డైరెక్టర్ విద్యాశాఖ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మానసిక ఉల్లాసం కలిగించే ఇంద్రియ వనాలతో భవిత విద్యా కేంద్రాలకు కొత్త వెలుగు వచ్చిందని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్, విజయ భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మధురవాడలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులతో కూడిన భవిత విద్యా కేంద్రంలో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇంద్రియ వనాలతో మానసిక వికాసం కలుగుతుందన్నారు. ప్రధానంగా మొక్కలు, పువ్వులు మానసిక వికాశానికి ఉపయోగపడతాయన్నారు. దీనిని దృష్టిలోనికి తీసుకొని విశాఖ మహానగరంలో భవిత విద్యా కేంద్రాలలో పూల మొక్కలు, ఔషధ మొక్కలు నాటడం ఆనందదాయకం అన్నారు.

ఏపీ స్టేట్ ఐడి కోఆర్డినేటర్ శైలా కల్పన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి తక్షణ కర్తవ్యం అన్నారు. మూడేళ్ల పెరిగిన ఒక చెట్టు ఏడాదికి ఒక టన్ను ప్రాణవాయువు ఇస్తుందన్నారు. దీనిని దృష్టిలోనికి తీసుకొని ప్రతి ఒక్కరూ కనీసం 10 మొక్కలు నాటి పెంచాలన్నారు. అలా పెంచితే మన శీతోష్ణస్థితి చల్ల బడుతుంది అన్నారు. అధిక సంఖ్యలో మొక్కలు నాటడానికి పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.

విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు అత్యధికంగా నాటాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అన్నారు. ప్రతి విద్యార్థి చేతా మొక్కలు నాటి పెంచే విధంగా చైతన్య వంతులు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా అదనపు సమన్వయకర్త బి శ్రీనివాస్, ఐఇ కో ఆర్డినేటర్ బి గీత, ఎన్ జి సి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎస్ బాబూరావు, ఎం ఇఒలు రవీంద్ర బాబు, అనురాధ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు చేత పువ్వులు , ఔషధ మొక్కలు నాటారు.

# సమన్వయముతో పని చేస్తే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమే



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినము సందర్భాని పురస్కరించు కొని బాల వికాస ఫౌండేషన్ మరియు స్వంత నా సేవా సమితి ముద్రించిన బాలల హక్కులు మరియు చట్టాలు పుస్తకాన్ని బుధవారం ఉదయం బుల్లయ్య కాలేజీ ప్రాంగణంలో గల గాంధీ సెంటర్ హాలులో గాంధీ సెంటర్ .అధ్యక్షులు మరియు నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్స్ ల ర్ ఆచార్య వి.బాల మోహన్ దాస్ అవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలు. స్వచ్ఛందసంస్థలు సమన్వయ ము తో కలసి పని చేస్తే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమే అన్నారు బాలకార్మికులు లెని సమాజం స్థాపించడానికి కృషి చేయాలని అన్నారు బాల వికాస ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు మాట్లాడుతూ బాల కార్మిక అంశాన్ని సమస్యగా కాకుండ సవాలుగా చూడాలి అంటూ విద్యా హక్కు చట్టాన్ని నిజాయితిగా అమలు చేయాల్సిన అవసరం ఉంది తల్లి దండ్రు లకు అవగాహన లోపము వల్ల విధార్థులు బాల కార్మికులుగా మారు తున్నా రన్నారు ఈ కార్యక్రమం లో గాంధీ సెంటర్ సహాయ కార్యదర్శి డాక్టర్ సత్య మూర్తి .శ్యాంప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు రాజీనామా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక సుంకరమెట్ట వద్ద వేంచేసి ఉన్న రమా సమేత సత్యన్నారాయణ స్వామి మరియు శ్రీ సూర్యనారాయణ స్వామీ దేవస్థానం పాలకమండలి చైర్మన్ , ధర్మకర్తలు తమ పదవులకు రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని ఆలయ ఈవోకీర్తి ఆదినారాయణ గారికి సమర్పించారు. ఆలయ చైర్మన్ కర్రి మహాలక్ష్మినాయుడు ( కేయం) డైరెక్టర్లు పెంటకోట అప్పలనాయుడు విజ్జపు వాసు ముకుంద మారిశెట్టి శ్రీను తాడి నాగలక్ష్మి తగరంపూడి నర్సింగ రావు,మావుడూరి విద్యాసాగర్ (ఎక్స్ ఆఫీసియా మెంబెర్ ) ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కేయం నాయుడు ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆలయ సిబ్బందికి చిరు కానుక గా వస్త్రాలు అందజేసి స్వీట్స్ ఇచ్చి కృతజ్ఞతలు తెలియ చేసిన ట్రస్ట్ బోర్డు రాజీనామా చేయడంతో ఆలయ సిబ్బంది కన్నీటి కన్నీటి పర్యంతం అయ్యారు తక్కువ కాలంలో ఒక కుటుంబం లో కలిసి పనిచేసాము అని ఆవేదన వ్యక్తం చేశారు.

# హెచ్‌డి కుమారస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉక్కు కర్మాగారం సిఎండి అతుల్ భట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అతుల్ భట్ ఈరోజు ఉదయం ఢిల్లీలో హెచ్‌డి కుమారస్వామిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఉక్కు మరియు భారీ పరిశ్రమల కొత్త కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హెచ్‌డి కుమారస్వామికి ఆర్ఐఎన్ఎల్, విశాఖ ఉక్కు కర్మాగారం సీఎండీ అతుల్ భట్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేశారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా మజ్జిగ పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా స్థానిక గ వరపాలెం శ్రీ పరమేశ్వరి పార్క్ జంక్షన్ లో జనసేన నాయకులు విల్లూరి హరి ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వేసవికాలం సందర్భంగా పరమేశ్వరి పార్క్ జంక్షన్ లో రద్దీగా ఉండే ప్రాంతం కాబట్టి ఎండకు మజ్జిగ ఉపశమనం కలిగిస్తుందని చలివేంద్రం ఏర్పాటు చేశారు. బాలకృష్ణ ఫ్రెండ్స్ గౌరవ అధ్యక్షులు పాలిమేర నాయుడు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెంటకోట శివరాం దొడ్డి జగదీష్ చదరం వెంకట్రావు కర్రీ కళ్యాణి మల్ల గణేష్ విల్లూరి సత్తిబాబు బుద్ధ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఏ.ఎం.ఏ.ఎల్. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ సమావేశం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం వార్షికోత్సవ వేడుకలు ఏడాది ఘనంగా నిర్వహించాలని సంఘ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డేడ అప్పారావు పెనుమత్స కృష్ణంరాజు అన్నారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. అలాగే సమావేశంలో కళాశాలకు గుర్తింపు వచ్చే విధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. సంఘ అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యదర్శి , కోశాధికారి వై.జగదీశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ గల్లా జయ బాబు, పర్యవేక్షికరాలు పెంటకోట అనురాధ, కార్యవర్గ సభ్యులు బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, పద్మనాభుని రాజేశ్వరి ప్రసాద్, కొణతాల రామచంద్రరావు, బొత్స సాగర్, కోరిబిల్లి కన్నారావు, డాక్టర్ కె ఏ ఎస్ నాయుడు, ఐ క్యు ఎ సి కన్వీనర్ నిరంజన్ కుమార్, అడిగర్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆ కళాశాల ఆవరణలోమొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ గల్లా జయ బాబు ప్రారంభించారు.

# అనకాపల్లిలో తెలుగుదేశం శ్రేణులు సంబరాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా అనకాపల్లి పట్టణంలో శ్రీ పరమేశ్వరి పార్క్ జంక్షన్ లో నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద పట్టణ బాలకృష్ణ ఫాన్స్ గౌరవ అధ్యక్షులు పాలిమేర నాయుడు ఆధ్వర్యంలో అభిమానులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. తెలుగుదేశం జెండాలు పట్టుకొని తెలుగుదేశం వర్ధిల్లాలి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలి పవన్ కళ్యాణ్ వర్ధిల్లాలి మోడీ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేసి రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని, తొలకరి ఏ విధంగా వచ్చిందో మంచి ప్రభుత్వం ఏర్పడి అభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, బడుగు బలహీన హరిజన గిరిజన మైనార్టీలు వర్గాలకు మంచి జరగాలని కోరుకుంటూ ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, మూడు పార్టీల కార్యకర్తలకు న్యాయం జరగాలని తెలుగుదేశం జనసేన బిజెపి స్థానిక నాయకులను కోరుకుంటున్నామని నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలోమల్ల గణేష్ కొణతాల బాబురావు వేగి తాతారావు పోలమరశెట్టి చందు విల్లూరి హరి మల్ల స్వామి యల్లపు జగన్నాధరావు కోరుకొండ అప్పారావు కాండ్రేగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Sugar Free Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్ఠానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# సినిమా



## శర్వా మనమే.. 3రోజుల్లో ఎంత వసూలు చేసిందంటే?




టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ తనకంటూ స్పెషల్ ఇమేజ్ సంపాదించుకుని దూసుకుపోతున్న విషయం తెలిసిందే. మూవీ రిజల్ట్ తో ఏమాత్రం సంబంధం లేకుండా చిత్రాలు చేసే శర్వా.. రెండేళ్ల గ్యాప్ తర్వాత మనమేతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ మూవీ భారీ అంచనాల మధ్య థియేటర్లో విడుదలయ్యింది. ఇప్పుడు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. భారీ బడ్జెట్ తో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ రూపొందించిన ఈ చిత్రంలో బ్యూటిఫుల్ కృతి శెట్టి ఫిమేల్ లీడ్ రోల్ పోషించింది. స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్, సీరత్ కపూర్, రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రల్లో కనిపించారు. అయితే ఈ మూవీలో మొత్తంగా 16 పాటలు ఉండడం విశేషం. జూన్ 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన మనమే సినిమా.. పాజిటివ్ టాక్ తో మంచి వసూళ్లు రాబడుతోంది. ఫస్ట్ డే కన్నా సెకండ్ డే ఎక్కువ వసూళ్లు రాబట్టిన ఈ మూవీ.. ఇప్పుడు మూడో రోజు రెండో రోజు కన్నా ఎక్కువ వసూళ్లు సాధించింది. తాజాగా మేకర్స్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో అనౌన్స్ చేశారు. దాంతో పాటు మూడు రోజుల బాక్సాఫీస్ లెక్కలను ప్రకటించారు. వరల్డ్ వైడ్ గా మూడు రోజులకు గాను మనమే చిత్రం రూ.13.87 కోట్లు వసూలు చేసినట్లు వెల్లడించారు. సమ్మర్ బ్లాక్ బస్టర్ ను అస్సలు మిస్ కావొద్దని ట్వీట్ చేశారు. దీన్ని బట్టి చూస్తే.. మనమే చిత్రం పాజిటివ్ టాక్ తో మంచి వసూళ్లు రాబడుతున్నట్లు అర్థమవుతుంది. ఇదే టాక్ కంటిన్యూ అయితే.. త్వరలోనే ఈ మూవీ బ్రేక్ ఈవెన్ టార్గెట్ కంప్లీట్ చేసుకుంటుందని సినీ పండితులు అంచనా వేస్తున్నారు. వీకెండ్ కు ఫ్యామిలీ ఆడియెన్స్.. థియేటర్లకు బాగా వచ్చినట్లు చెబుతున్నారు. ఏది ఏమైనా శర్వానంద్, కృతి శెట్టికి మంచి హిట్ దక్కేలా కనిపిస్తుందని అంటున్నారు. మూవీలో కూడా ఇద్దరూ యాక్టింగ్ ఇరగదీశారని ప్రశంసిస్తున్నారు. మరోవైపు, మూవీ రిలీజ్ అయ్యాక కూడా మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. హైదరాబాద్ లోని అనేక థియేటర్లకు వెళ్లి డైరెక్ట్ గా ఆడియన్స్ నుంచి రెస్పాన్స్ తెలుసుకుంటున్నారు హీరో శర్వానంద్. సెల్ఫీ వీడియోస్ ను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. మేకర్స్ కూడా వాటిని షేర్ చేస్తున్నారు. సినిమాలోని స్పెషల్ సీన్స్ ను కూడా పోస్ట్ చేసి ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు. మరి థియేట్రికల్ రన్ లో మనమే మూవీ ఎంత వసూళ్లు సాధిస్తుందో వేచి చూడాలి.

## రవితేజ 75.. ఇది మరో మాస్ కాంబో!



మాస్ మహారాజా రవితేజ మరోసారి స్పీడ్ పెంచాడు. సక్సెస్ ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా కొనసాగుతున్న ఆయన కెరీర్‌లో ధమాకా బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మళ్ళీ అదే రేంజ్ లో హిట్ కొట్టేలా కాంబినేషన్స్ సెట్ చేస్తున్నాడు. తన 75వ సినిమాతో మరొక మైలురాయిని చేరుకోబోతున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా ఈ ప్రొడక్షన్ నెంబర్ 28 పేరుతో రవితేజ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు యువ దర్శకుడు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. రవితేజ గతంలో ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్లు అందించినా, ఈ సినిమా చాలా డిఫరెంట్ యాంగిల్ లో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఫ్యాన్స్ చాలా కాలంగా రవితేజను పూర్తిస్థాయి మాస్ రోల్‌లో చూడాలని ఆశిస్తున్నారు. ఈ సినిమా ఆ అంచనాలను మించిన రీతిలో ఉండబోతుందని నిర్మాతలు తెలిపారు. భాను భోగవరపు, వాల్తేరు వీరయ్య చిత్రానికి డైలాగ్ రైటర్ గా, సమజ వరగమన చిత్రానికి కథ మరియు స్క్రీన్‌ప్లే రైటర్‌గా పనిచేసి, తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంతో, ఈ ప్రాజెక్ట్ పై అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమాలో గ్లామరస్ బ్యూటీ శ్రీలీల రవితేజకు జంటగా నటిస్తున్నారు. ఈ జంట గతంలో 'ధమాకా' చిత్రంతో పెద్ద హిట్ అందుకున్నారు. డ్యాన్స్ తో ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌తో మంచి క్రేజ్ అందుకున్న ఈ జంట మరోసారి హిట్ కొట్టేందుకు రెడీ అయ్యారు. ఈ సినిమాకు సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో. 'ధమాకా' చిత్రానికి కూడా భీమ్స్ సంగీతం అందించి సెన్సేషన్ క్రియేట్ చేశారు.

ఇక సినిమాటోగ్రఫర్‌గా విధు అయ్యానా, ప్రొడక్షన్ డిజైనర్ గా శ్రీ నాగేంద్ర టంగాల, ఎడిటర్‌గా నేషనల్ అవార్డు విజేత నవీన్ నూలి బాధ్యతలు వహి స్తున్నారు. భాను భోగవరపు రచించిన కథకు నందు సావిరిగన డైలాగ్స్ అందిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 11న ఉదయం 7:29 గంటలకు పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. సూర్య దేవర నాగ వంశీ మరియు సాయి సౌజన్య నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. శ్రీకర స్టూడి యోస్ ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేస్తోంది. పూజా కార్యక్రమం తర్వాత శ్రీలీల క్లాప్ తో మొదటి షాట్ ను భాను భోగవరపు డైరెక్ట్ చేశారు. ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ ప్రాజెక్ట్ పై మరిన్ని అప్‌డేట్స్ త్వరలోనే తెలియజేస్తామని చిత్ర యూనిట్ తెలిపారు. సినిమాకు సంబంధించిన రెగ్యులర్ షూట్ జూన్ 11న ప్రారంభం కానుంది.

## ఫ్యామిలీ టూర్ చాలా స్పెషల్ గురూ!



సమీరా రెడ్డి సినిమాలకు రిటైర్మెంట్ ఇచ్చి చాలా కాలమవుతోంది. పెళ్లైన తర్వాత నో మూవీస్ అనే కండీషన్ పెట్టుకుని ముందుకెళ్తోంది. అలాగని అభిమానులకు దూరం కాలేదు. ఇన్‌స్టా వేదికగా అప్పుడప్పుడు తళుక్కున మెరుస్తుంది. ఫ్యామిలీ విశేషాల్ని షేర్ చేస్తూ అభిమానులకు కొత్త అనుభూతిని పంచుతుంది. తాజాగా సమీరా రెడ్డి కుటుంబ సమేతంగా టూర్ ని ఆస్వాదిస్తోన్న కొన్ని ఫోటోల్ని నెట్టింట పంచుకుంది. ఈ వెకేషన్ లో ప్రతీమూవ్ మెంట్ ని ఓ జ్ఞాపకంగా మలుచుకుంది. భర్త..కుమార్తె, కుమారుడు తో కలిసి దిగిన కొన్ని ఫోటోలు పంచుకుంది. ఆ విశేషాల్లోకి వెళ్తే... రిసార్ట్ లో ఇలా చిలౌట్ అవుతున్నారు. ఒక పిక్ లో స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొడుతూ..జలకాలాటలు ఆడుతూ కనిపిస్తున్నారు. అదే స్నాప్‌లో సూర్యుడు ఉదయిస్తోన్న సన్నివేశాన్ని ఎంతో అందంగా తమ కెమెరాలో బంధించారు. సూర్యుడి వెనుక హబ్బీ, సమీరా ఎంతో క్లోజ్ మూవ్ మెంట్లో చూడొచ్చు. మరో స్నాప్‌లో హొటల్ గదిలో రిలాక్స్ అవుతోన్న సన్నివేశంలో ఆ జోడీ ఎంతో అందంగా కనిపిస్తుంది. ఇంకా సమీరా చేతిలో ఫుడ్...పూల్ మధ్యలో జలకాలడుతూ ఆస్వాదిస్తోన్న మూవ్ మెంట్ అది. ఇక కుమారుడు అయితే ఏకంగా కాక్ పిట్ లో కూర్చుని పైలెట్ నే డ్రైవ్ చేస్తూన్నటన్లు ఫోజులిచ్చాడు. ఇది పూర్తిగా సమీరా రెడ్డి ఫ్యామిలీ ప్రయివేట్ ట్రిప్ లా ఉంది. ఓన్ ఫ్లైట్ జర్నీని ఆస్వాదించినట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం ఐలాండ్ అందాల్ని ఆస్వాదిస్తున్నారు. అటు నుంచి మరిన్ని అందమైన ప్రాంతాల్లో సమీరా ఫ్యామిలీ ల్యాండ్ అవుతుంది. ప్రస్తుతం ఈ టూర్ కి సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సమీరా అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. సమీరా ఫ్యామిలీ వెకేషన్ పూర్తయ్యేవరకూ అభిమానులకు ఇన్ స్టాలో పండగే. సమీరా ఫ్యామిలీతో పాటు అందమైన లొకేషన్లను అభిమానులు ఇన్ స్టాలో ఆస్వాదించొచ్చు.

## సైలెంట్ గా మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేసిన రామ్



ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని వరుసగా ది వారియర్, స్కంద సినిమాలతో ఇటీవల వరుస చేదు అనుభవాలను ఎదుర్కొన్నారు. ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో డబుల్ ఇస్మార్ట్ మూవీ చేస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమాని ఛార్మి, పూరి కలిసి నిర్మిస్తున్నారు. రామ్, పూరి కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్‌గా డబుల్ ఇస్మార్ట్ తెరకెక్కుతోంది. ఈ కారణంగానే మూవీ పైన రామ్ చాలా హొప్స్ పెట్టుకున్నారు. పూరి జగన్నాథ్ కూడా ఈ మూవీ ఈ చిత్రాన్ని చాలా ప్రెస్టీజియస్‌గా చేస్తున్నారు. లైగర్ డిజాస్టర్ తర్వాత పూరి జగన్నాథ్ పనైపోయింది అనే విమర్శలకి డబుల్ ఇస్మార్ట్ తో బ్లాక్ బస్టర్ కొట్టి ఫామ్ లోకి రావాలని అనుకుంటున్నాడు. ఇదిలా ఉంటే డబుల్ ఇస్మార్ట్ తర్వాత రామ్ పోతినేని చేయబోయే సినిమా ఏంటనే ఆసక్తి ఇండస్ట్రీ వర్గాలలో నెలకొని ఉంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో రామ్ పోతినేని సినిమా ఉంటుందనే టాక్ వినిపించింది. అలాగే మరికొందరి పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. అయితే ఇప్పుడు ఎవ్వరూ ఊహించని విధంగా రామ్ పోతినేని నెక్స్ట్ మూవీ డైరెక్టర్‌గా మహేష్ బాబు సెట్టయినట్లు తెలుస్తోంది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి మూవీతో మహేష్ గత ఏడాది బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. రారా క్రిష్ణయ్య మూవీతో మహేష్ బాబు దర్శకుడిగా పరిచయం అయ్యాడు. ఆ చిత్రం ఫ్లాప్ కావడంతో చాలా గ్యాప్ తీసుకొని అనుష్క, నవీన్ పొలిశెట్టి కాంబోలో సినిమా చేసి హిట్ అందుకున్నాడు. ఈ యంగ్ డైరెక్టర్ రీసెంట్‌గా రామ్ పోతినేనికి ఒక ఎమోషనల్ ఫ్యామిలీ స్టోరీని నేరేట్ చేసాడంట. కథ రామ్‌కి బాగా నచ్చడంతో ఒకే చెప్పినట్లు తెలుస్తోంది. ఎలాంటి అనౌన్స్‌మెంట్ లేకుండానే ఈరోజు ఈ సినిమా అఫీషియల్ గా లాంచ్ అయింది. షూటింగ్ ప్రారంభానికి ముందే మేకర్స్ ప్రకటన చేస్తారని తెలుస్తోంది. కథానాయిక మరియు నటీనటులు, సాంకేతిక నిపుణులు ఖరారు కావాల్సి ఉంది షూటింగ్ లాంఛనాలు ఆగస్టులో ప్రారంభమవుతాయి. టైటిల్ పెట్టని ఈ ఎంటర్‌టైనర్ వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించబోతోందని తెలుస్తోంది. త్వరలో సినిమాకి సంబంధించిన అఫీషియల్ ప్రకటన వచ్చే అవకాశం ఉందంట. ప్రస్తుతం రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్ షూటింగ్‌లో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ సినిమా షూటింగ్ కొద్ది రోజులు ఆగింది. మళ్ళీ ఫైనాన్షియల్ ఇష్యూస్ పరిష్కారం కావడంతో మరల షూటింగ్ స్టార్ట్ అయ్యింది.

## మంచి లైనప్ తో యంగ్ హీరో దూకుడు



తమిళ స్టార్ హీరో సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటికి తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సొంతం చేసుకున్న హీరో కార్తీ. ప్రస్తుతం నలన్ కుమారస్వామి దర్శకత్వంలో వా వాతియారే అనే సినిమాలో కార్తీ నటిస్తున్న విషయం తెల్సిందే. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు. సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమా ఉంటుంది అనే నమ్మకం ను మేకర్స్ మరియు చిత్ర యూనిట్ సభ్యులు బలంగా చెబుతున్నారు. వా వాతియారే సినిమా విడుదలకు ముందే కార్తీ 30వ సినిమాకు సంబంధంచిన చర్చలు జరుగుతున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ప్రముఖ దర్శకుడు తమీజ్ దర్శకత్వంలో కార్తీ సినిమా రూపొందబోతున్నట్లు తెలుస్తోంది. తమిళ మీడియాలో ప్రముఖంగా ఈ విషయమై కథనాలు వస్తున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ నిర్మించబోతున్న కార్తీ 30 సినిమా ను 1960 నాటి పరిస్థితుల్లో రూపొందించబోతున్నారట. పీరియాడిక్ డ్రామాగా విభిన్నమైన గ్యాంగ్‌స్టర్ మూవీగా ఈ సినిమాను దర్శకుడు తమీజ్ రూపొందించబోతున్నాడు. కార్తీ వా వాతియారే, తమీజ్ సినిమాలతో పాటు పీఎస్ దర్శకత్వంలో సర్దార్ 2 ను చేసేందుకు ఓకే చెప్పాడు. త్వరలోనే ఆ సీక్వెల్ ప్రారంభం అవ్వబోతుంది. ఇక ఖైదీ 2 ను ఇప్పటికే దర్శకుడు లోకేష్ కనగరాజ్ మొదలు పెట్టేందుకు రెడీ అయ్యాడు. మొత్తానికి మంచి లైనప్ తో కార్తీ దూసుకుపోతున్నాడు.

# మెగా డీఎస్సీ సంతకం ఇంకా చెయ్యు లేదని నిరీక్షణతో ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువత




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మెగా డీఎస్సీ సంతకం ఇంకా చెయ్యు లేదని నిరీక్షణతో ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువత. న్యాయం తప్పక త్వరలోనే జరుగుతుందని నమ్ముతున్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పాటు నిరుద్యోగుల విజయం.నమ్మి గద్దనెక్కించాము, త్వరలోనే మెగాడిఎస్సి ఉద్యోగ వయోపరిమితి 47కు పెంచి పెద్ద ఖాళీల సంఖ్యతో విడుదల చేయాలి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ,లోకేష్ ,అచ్చయ్య నాయుడు గారు ఏపీ నిరుద్యోగులకు ఇచ్చిన మెగాడిఎస్సి హామీ తో పాటు అన్ని నిరుద్యోగ సమస్యలు తీరుస్తామన్న మాటను నమ్మి, రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది నిరుద్యోగులు వారి కుటుంబ సభ్యులతో కోటి 20 లక్షల మంది కూటమి ని గద్దెనెక్కించాం, ఇది నిరుద్యోగుల విజయం గా ఈరోజు సంబరాలు జరుపుకుంటూ, పాలాభిషేకం కూడా చేశాం. నిరుద్యోగులకు పెద్ద సంఖ్యలో మెగాడీఎస్సీ, జాబ్ క్యాలెండర్, పోలీస్ శాఖ, గ్రంథాలయ శాఖ, ఫైర్, విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనఎత్తర సిబ్బంది నియామకాలు త్వరలోనే చేసి, మీ చిత్తశుద్ధిని నిరూపించుకుంటారని ఆశిస్తున్నాం. రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల ప్రక్షాళన చేయండి, నిరుద్యోగ నాయకులలో ఒకరికి చట్టసభల్లో స్థానం ఇవ్వండి, గత ఏడాది 2023 జనవరి 22న జరిగిన పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షలో లోపాలకు గ్రేస్ మార్కులు వేసి తదుపరి పరీక్షకు అభ్యర్థులను అనుమతించాలని, గ్రూప్ 2 జులై 28 నుండి రెండు నెలలు వాయిదా వేసి, గ్రూప్ వన్ మరియు డిప్యూటీ డిఈఓ ఉద్యోగాలకు గ్రూప్ టు మాదిరిగా 1:100గా ఫలితాలను విడుదల చేయాలని, ప్రతి గ్రంథాలయంలో, ప్రతి విశ్వవిద్యాలయంలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి అన్నదాతలగా కూటమి ప్రభుత్వం నిలవాలని, నిరుద్యోగ మెగా డీఎస్సీ సంతకం ఇంకా చెయ్యు లేదని నిరీక్షణతో ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతభృతి 45 సంవత్సరాల వరకు ఇవ్వాలని, 45 దాటిన నిరుద్యోగులకు పెన్షన్ ప్రకటించాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత కుమార్ విశాఖపట్నం పౌర గ్రంథాలయం నుండి కూటమి ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ, ప్రమాణ స్వీకారం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రకటించిన 20 లక్షల ఉద్యోగాలకు క్యాలెండర్ విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత కుమార్, సనపల తిరుపతిరావు, సత్య, లక్ష్మి, సరోజినీ, వాసుపల్లి రాంబాబు, జింజలూరు గోవిందు తో పాటు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మున్సిపల్ లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవీఎంసీ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) వర్కింగ్ అధ్యక్షులు కాసారపు సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో అనకాపల్లి జోన్ సమితి సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన క్లాప్ మిత్ర ఏ జెన్సీ పై విచారణ చేయాలని ఆ ఏజెన్సీ రద్దు చేసి కార్మికులు పర్మినెంట్ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం యివ్వాలని డిమాండ్ చేశారు యూనియన్ జోన్ గౌరవ అధ్యక్షులు కోన లక్ష్మణ మాట్లాడుతూరాష్ట్రంలో అతిపెద్ద కార్పొరేషన్ పేరొందిన జీవీఎంసీలోని ఉద్యోగులకు 010పద్దు వేతనాలు ఉపసంహరించుకోవాలని, సీఎఫ్ఎంఎస్ విధానాన్ని రద్దు చేయాలని కొత్త ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఉద్యోగల హెచ్ఆర్ఎను 20శాతం నుంచి 16శాతానికి తగ్గించడం వంటి ఉద్యోగ వ్యతిరేకత చర్యలను ఖండించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కేవలం సంక్షేమ పథకాలతోనే అధికారం రాదని, రాష్ట్ర ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడ్డారని లేకుంటే దేశ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నామయ్యేదన్నారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు.

అనకాపల్లి జోన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న డిఏలు, స్పెషల్ ఇంక్రిమెంట్, యివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు తెడ్డు వెంకటేశ్వర్లు, మున్సిపల్ యూనియన్ నాయకులు బంగారు రవి కుమార్, చిన్ని,అజయ్, నిమ్మకాయల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# తమకు వ్యతిరేకంగా ఉన్నవారిని వెదికి మరీ దాడులు చేస్తున్నారు

ఏపీలో గత కొన్నిరోజులుగా జరుగుతున్న పరిణామాలపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పందించారు. టీడీపీ పాలన దారుణంగా ఉందని, తమకు వ్యతిరేకంగా ఉన్నవారిని వెదికి మరీ దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అమానవీయమైన ఆ సంఘటలను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారని వివరించారు.



యూనివర్సిటీ వీసీలపైనా దండెత్తుతున్నారని, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వీసీలను తరిమి తరిమి కొడుతున్నారని ఆరోపించారు. బంగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ టీడీపీ ఏ విధంగా తగలబెడుతోందో అందరూ గమనించాలని అన్నారు. ఇవాళ రాష్ట్రం ఉన్న దుస్థితిని తలచుకుంటే కన్నీళ్లు వస్తున్నాయని తెలిపారు.

"మంగళగిరిలో లోకేశ్ మనుషులు మా సోషల్ మీడియా కార్యకర్త రాజ్ కుమార్ పట్ల ఎంత అమానుషంగా ప్రవర్తించారో వీడియోలో చూశాం. ఇలాంటి ఘటనలు రాష్ట్రానికే కాదు దేశానికే అవమానం. ఏపీలో ఇలాంటి ఘటనలు జరుగుతోంటే కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచుకోవాలి.

టీడీపీ పాల్పడుతున్న ఈ చర్యల్లో కూటమిలో ఉన్న జనసేన, బీజేపీ కూడా భాగస్వాములే. ఈ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలను ఏ రకంగా కాపాడుతుంది? ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా నిలబెడుతుంది? సాక్షి, ఎన్టీవీ, టీవీ9 వంటి మీడియా సంస్థలను కూడా అణచివేస్తున్నారు. ఎంఎస్ఓల ద్వారా ఆయా చానళ్ల ప్రసారం కాకుండా అడ్డుకుంటున్నారు.

ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో రాజ్యాంగం కుప్పకూలిపోయింది. ఈ వారం పది రోజుల్లో రాష్ట్రంలో పలు చోట్ల హింసాత్మక ఘటనలు జరిగాయి. మొత్తం 27 ఘటనలను రాష్ట్రపతి, ప్రధానమంత్రి, జాతీయ మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు.

# ఎయూ లో చంద్రబాబు ప్రమాణ స్వీకార సంబరాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వ కళా పరిషత్ డాక్టర్ వి ఎస్ కృష్ణ లైబ్రరీ నందు జరిగిన చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు పాల్గొని యువకులు మరియు నిరుద్యోగులు ఇచ్చినటువంటి మద్దతు వలన అత్యధిక మెజారిటీ వచ్చిందని యువకులు మరియు నిరుద్యోగులకు అన్ని విధాల ప్రభుత్వము ఆదుకుంటుందని ఈ సందర్భంగా ఉమామహేశ్వర అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో అతిథి అధ్యాపకులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరరు.అదే రకంగా ఏ డేట్ ఫ్యాకల్టీలను వాళ్ళ యొక్క సేవలు వాళ్ల కాలేజీలకు ఎంతో అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు ఆంధ్ర యూనివర్సిటీలో నోటిఫికేషన్ లేకుండా ఇచ్చినటువంటి అడ్జసెంట్ ప్రొఫెసరు మరియు ప్రొఫెసర్ ఇన్ ప్రాక్టీస్ అందర్నీ కూడా తొలగించాలని ఉంది. తొలగించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ వాళ్లను కూడా విధుల్లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ కోరారు. అదేవిధంగా ఆంధ్ర యూనివర్సిటీ లైబ్రరీ మరియు రీడింగ్ రూమ్ టైమింగ్స్ మార్చాలని ఈ సందర్భంగా ఉమామహేశ్వర దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో అతిథి అధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ ఎం సురేష్ మీనన్ మరియు డాక్టర్ అర్జున్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ అధ్యక్షుడు, డాక్టర్ ప్రకాష్ డాక్టర్ రాము డాక్టర్ స్వర్ణలత డాక్టర్ శామ్యూల్ మరియు డాక్టర్ దాస్ డాక్టర్ సూరి మరియు గణేష్ మరియు టి ఎన్ టి యు సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# భారతదేశం లోనే ఒక జాతీయ రాజకీయ పార్టీ తెలుగుదేశం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ భారతదేశం లోనే ఒక జాతీయ రాజకీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం తారకరమారావు గారికి పూలమాల వేసి నారాచంద్రబాబుగారికి ప్రమాణస్వీకారం అభినందనలు తెలిపారు నగరటీడీపీ ఇంచార్జ్ పోతన్నరెడ్డి విశాఖ పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ జై గణేష్ మూర్తియాదవ్ టీడీపీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.











VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.ravi kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.